# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం - 30 - మార్చి - 2025 : పేజీలు 12


## నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలను ఎప్పటికప్పుడు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



మిగతా 2లో

## ధర్మవరంలో ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మిగతా 2లో

### అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయానికి

# ఘనంగా భూమి పూజ



**అనంతపురం సిటీ ప్రతినిధి,మార్చి 29 మనంన్యూస్ :** పార్టీ నాయకులు, కార్యకర్తలు వందలాదిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా నాయకులు పార్టీ జెండా ఆవిష్కరించారు. ఆ తర్వాత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిలవాలర్పించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం రోజే కార్యాలయం నిర్మాణానికి భూమి పూజ జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పార్టీ మరింత బలంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. పార్టీ పెట్టిన 9నెలల కాలంలోనే.. అధికారంలోకి తీసుకొచ్చిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం నేటికీ పార్టీ పని చేస్తోందన్నారు. దేశంలో టీడీపీకి

- ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం రోజునే నిర్మాణానికి శ్రీకారం
- హాజరైన ఎంపీ అంబికా,జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడుయాదవ్
- పండుగ వాతావరణంలో భూమి పూజ, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- టీడీపీ అంటే నాయకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ..ఎంపీ అంబికా
- టీడీపీలో నాయకులకంటే.. కార్యకర్తలకే గౌరవం ఎక్కువ.. వెంకటశివుడు యాదవ్
- టికెట్ వచ్చిన రోజునే..పార్టీ కార్యాలయం నిర్మాణం ప్రారంభం.. గంగారామ్, సుందర్

మిగతా 4లో



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజే అనంతపురం అర్బన్ నియోజకవర్గ పార్టీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ జరిగింది. 43 ఏళ్ల పార్టీ చరిత్రలో అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి సొంతంగా ఒక కార్యాలయం లేకపోవడంతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని పార్టీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సరిగ్గా ఏడాది క్రితం ఇదే రోజు ఎమ్మెల్యే దగ్గుపాటికి పార్టీ అధిష్టానం టికెట్ ప్రకటించింది. పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఒక వైపు.. కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ ఇంకో వైపు అట్టహాసంగా జరిగింది. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడుయాదవ్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు.

## టీడీపీతోనే బడుగులకు రాజ్యాధికారం



- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్
- టీడీపీలోనే కార్యకర్తలకు గౌరవం
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పర్యవేక్షణలో పార్టీ మరింత పటిష్టం
- తప్పుడు కేసుల నుంచి కార్యకర్తలకు త్వరలో విముక్తి
- మహానాడులోగా అన్ని పదవుల పంపకం పూర్తి
- పసుపు జెండా రెపరెపలే నా ధ్యేయం...
- పెనుకొండలో భారీ ఎత్తున 'దేశం' ఆవిర్భావ దినోత్సవం
- పట్టణంలో భారీ ర్యాలీ...రోగులకు పండ్లు,రొట్టెల పంపిణీ

**పెనుకొండ మార్చి 29 మనం న్యూస్ :** టీడీపీ వల్లే బడుగులకు రాజ్యాధికారం సాధ్యమైందని, సూర్య చంద్రులు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో అన్న ఎన్టీఆర్ జీవించే ఉంటారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. కష్టపడే ప్రతి కార్యకర్తకూ పార్టీ ప్రాధాన్యమి స్తోందన్నారు. దేశంలోనే తొలిసారి కార్యకర్తలకు జీవిత బీమా కల్పించిన పార్టీ కూడా టీడీపీయేనని స్పష్టంచేశారు. 43వ టీడీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెనుకొండలో మంత్రి సవిత నేతృత్వంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయంలో



మిగతా 2లో



మిగతా 2లో

## వచ్చే ఏడాది నుంచే అన్నదాత సుఖీభవ

➲ పని ముట్ల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ

**రాయదుర్గం మార్చి 29 మనం న్యూస్ :** అన్నదాత సుఖీభవ కింది రైతులకు ఆర్థిక సాయాన్ని వచ్చే ఏడాది నుండి ప్రారంభించటానికి చర్యలు తీసుకొంటున్నట్లు ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు వెల్లడించారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో శనివారం రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందచేశారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ ప్రతి రైతుకు ఏడాదికి మూడు విడతల్లో

## సేవాతత్వానికి ప్రతీక రంజాన్

రంజాన్ తోఫాను పంపిణీలో అనంత ○ మైనార్టీ నాయకులు ఆసిఫ్ ఆధ్వర్యంలో తోఫా పంపిణీ



మిగతా 2లో




## ధర్మవరంలో ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ధర్మవరం, మార్చి,29 మనంన్యూస్:** ధర్మవరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో గల ఈవీఎం యంత్రాలు, వివిప్యాట్ లు భద్రపరిచే గోధామును సత్యసాయి జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్ శనివారం తనిఖీ చేశారు.గోడౌన్‌కు వేసిన సీళ్లను, ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటి కప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ.వి.ఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ తనిఖీ జరిగింది. జిల్లా కలెక్టర్ వెంట ధర్మవరంఆర్డీవోమహేష్, ఎమ్మార్వో నటరాజ్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఖలీమ్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి వినయ్ కుమార్, బిజెపి ప్రతినిధి చంద్రశేఖర్,టిడిపి ప్రతినిధి ఫక్రుద్దీన్,జనసేన ప్రతినిధి రామాంజనేయులు, పాల్గొన్నారు

## సేవాతత్వానికి ప్రతీక రంజాన్

**అనంతపురం,మార్చి 29,మనంన్యూస్:** రంజాన్ పర్వదినంను పురస్కరించుకుని శనివారం నగరంలోని 1వ డివిజన్ మైనార్టీ నాయకులు ఆసిఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. సేవా తత్వానికి ప్రతీక అయిన రంజాన్ పర్వదినంను పురస్కరించుకుని పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని ఆసిఫ్‌ను కొనియాడారు. అనంతరం మైనార్టీ నాయకులు ఆసిఫ్ మాట్లాడుతూ.. రంజాన్ పండుగను ప్రతి ముస్లిం కుటుంబం పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షతోనే రంజాన్ తోఫా అందజేశామన్నారు. ముస్లింలకు అత్యంత ముఖ్యమైన పండుగ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఉపవాస దీక్ష చేయడం వల్ల మనిషికి ఆకలి విలువ తెలియజేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తమకున్న దాంట్లో ఇతరులకు సహాయ పడాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాగజ్ఘర్ రిజ్వాన్, నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్ రెడ్డి, బూత్ కమిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణా, బూత్ కమిటీ జిల్లా అధ్యక్షులు అమర్‌నాథ్ రెడ్డి, స్థానిక నాయకులు హనుమంతు, వై.వెంకటరాముడు, కె. శ్రీనివాసులు, ఎం.బసవరాజు, రమణరెడ్డి, ఎస్‌కె.కాలేసా తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 30 వరకు బియ్యం కార్డు లబ్దిదారుల ఈ కేవైసి గడువు పొడగింపు

– తహసీల్దార్ లక్ష్మీనరసింహం



**అమరాపురం, మార్చి 29,మనంన్యూస్:** బియ్యంకార్డు లబ్దిదారుల ఈ కేవైసి వేలిముద్ర వేయడం గడువును ఏప్రిల్ 30వరకు పొడగించినట్లు అమరాపురం తహసీల్దార్, మడకశిర సిఎస్డీటీ లక్ష్మీనరసింహం తెలిపారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ దారిద్యదిగువ రేఖకు దిగువఉన్న వారి బియ్యం కార్డు లబ్ది దారులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యంతో పాటు, నిత్యావసర సరుకులు తీసు కుంటున్న కార్డు లబ్ధిదారులు మార్చి 31లోపల బియ్యం కార్డులోని సభ్యులందరు ఈ కేవైసి చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెల్సిందేనన్నారు. అయినను ఇదే విషయమై ప్రభుత్వ ఏప్రిల్ 30 వరకు గడువు పొదగించడంతో ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసకోవాల న్నారు. కావున ఇంతవరకు ఈ కేవైసిచేయించుకొనివారుఆయాఎఫ్ పీ షాప్ ల డీలర్ల వద్దకు వెళ్లి తప్పకుండా ఈ కేవైసి వేలిముద్ర వేయాల్సిందిగా తహసీల్దార్ లక్ష్మీనరసింహం కోరారు.

# టీడీపీతోనే బడుగులకు రాజ్యాధికారం





పసుపు జెండాను మంత్రి ఆవిష్కరించి, ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడారు. సూర్య చంద్రులు ఉన్నంత వరకూ అన్న ఎన్టీఆర్ జీవించే ఉంటారన్నారు. టీడీపీ స్థాపనతోనే బడుగు, బలహీన వర్గాలకు గుర్తింపు లభించిందన్నారు. అన్న ఎన్టీఆర్ ప్రోత్సాహంతో బడుగులు రాజ్యాధికారంలో భాగస్వామ్యయ్యారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు టీడీపీని మరింత పటిష్ట పరిచారన్నారు. ఒకవైపు పార్టీ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ, అభివృద్ధిపథంలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేలా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేశ్ కృషితో టీడీపీ కార్యకర్తలకు ప్రాధాన్యం లభిస్తోందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తకు రూ.5 లక్షల జీవిత బీమా అందేలా మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకున్నారన్నారు. పేద కార్యకర్తలు అనారోగ్యానికి గురైతే వారికి అండగా ఉంటున్నారన్నారు. కార్యకర్తల బిడ్డల చదువుకు, వివాహాలకు సైతం మంత్రి లోకేశ్ భరోసా ఇస్తున్నారన్నారు. కోటీకి పైగా కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేసుకుని, దేశంలోనే అతిపెద్ద రాజకీయ కుటుంబంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు.

మహానాడులోగా పదవుల పంపకం : మే నెలాఖరులో జరిగే టీడీపీ మహానాడుకు కడప వేదికైందని మంత్రి సవిత వెల్లడించారు. మహానాడులో పార్టీ కమిటీలతో పాటు అనుబంధ కమిటీల పదవులను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. దీంతో ప్రతి బూత్ కు నలుగురు యువకులను నియమించనున్నట్లు తెలిపారు. వారికి ఉపాధి అవకాశాలు కూడా పార్టీయే చూసుకుంటుందన్నారు. నామినేటెడ్ పదవులు సైతం భర్తీ చేస్తున్నామన్నారు. పార్టీ కోసం కష్టపడిని కార్యకర్తలకే పదవుల్లో ప్రాధాన్యమిస్తున్నామన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి...ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందజేయాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. దీపం పథకం-2కు సంబంధించి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాటిని పరిష్కరించి, అర్హులకు పథకం ఫలాలు అందజేయాలని కార్యకర్తలకు మంత్రి సవిత సూచించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచారన్నారు. ఇసుకతో పాటు మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. త్వరలో తల్లికి వందనం, రైతు భరోసా పథకాలను కూడా అమలు చేయబోతున్నామని తెలిపారు.

గాలి కొచ్చిన పార్టీ గాల్లో కలిసిపోయింది...ఒక్క ఛాన్సంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అసమర్థ పాలనతో ప్రజలు విసిగిపోయి, సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయేకు పట్టం కట్టారని మంత్రి సవిత తెలిపారు. గాల్లో వచ్చిన పార్టీ గాల్లో కలిసిపోయిందని ఎద్దేవా చేశారు. జగన్ సమస్థ నిర్ణయాల కారణంగా రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఇరుక్కుపోయిందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సీఎం చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుడుతున్నారన్నారు.

కేసుల నుంచి టీడీపీ క్యాడర్ కు విముక్తి...గత జగన్ ప్రభుత్వం తప్పుడు కేసులను అనేక మంది టీడీపీ నాయకులపై బనాయించిందని మంత్రి సవిత తెలిపారు. తప్పుడు కేసుల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలకు విముక్తి కల్పించడానికి సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. తప్పుడు కేసులు బనాయించబడిన వారు తమ పేర్లు ఇస్తే, సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళతానన్నారు. నీరు-చెట్టు బిల్లులు సైతం త్వరలో మంజూరు చేస్తామని మంత్రి సవిత కార్యకర్తలకు, నాయకులకు భరోసా ఇచ్చారు.

పట్టణంలో భారీ ర్యాలీ..అంతకుముందు టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంత్రి సవిత నేతృత్వంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఎన్టీఆర్ సర్కిల్ వరకు సాగింది. అక్కడున్న ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి సవిత పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పెను కొండ నియోజకవర్గంలో ని 5 మండలాల లోని 200 మంది సీనియర్ నాయకులను, కార్యకర్తలను మంత్రి సవిత ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలోసత్యసాయిజిల్లా తెలుగుదేశం అధ్యక్షులు కొల్లుకుంట అంజనప్ప పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యాకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలను ఎప్పటికప్పుడు చేపట్టాలి

అనంతపురం, మార్చి 29 మనం న్యూస్ ప్రతినిధి : నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలను ఎప్పటికప్పుడు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం రూరల్ పరిధిలోని ఆలమూరు గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ, ఆర్డబ్ల్యూఎస్ శాఖల పరిధిలో చేపడుతున్న నీటి నాణ్యత పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో నీటి నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, ఆర్డబ్ల్యూఎస్ శాఖల పరిధిలో అధికారులు ప్రతినిత్యం నీటి పరీక్షలను పర్యవేక్షించాలని ఆదేశించారు. నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలకు సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ పరిధిలో 14 రకాల పరీక్షలు చేపట్టడం జరుగుతుందని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ తెలపగా, ఈ విషయమై రోజు మానిటర్ చేయాలని, ఇందుకు సంబంధించిన రిపోర్టులను సిద్ధం చేసి తమకు అందజేయాలన్నారు. అన్ని రకాల టెస్టులను చేపట్టాలని సూచించారు. ఈ పరీక్షల విషయమై క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహనకలిగిఉండాలన్నారు.ఈసందర్భంగా బయోలాజికల్ కంటెంనెంట్స్, క్లోరిన్ లెవెల్ టెస్ట్ లను ఎలా చేపడుతున్నారు.నీటి నాణ్యత పరీక్షలలో ఇప్పటి దాకా ఏవైనా పాజిటివ్ అని వచ్చిందా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. నీటి నాణ్యత ప్రమాణాలు సరిగా లేకపోతే ఏం చేయాలి అనే దానిపై దృష్టి సారించాలన్నారు.కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, వైద్య ఆరోగ్యశాఖ డిపిఎం రవిశంకర్, ఆర్బిఎస్కె అధికారి నారాయణస్వామి, తహసిల్దార్ మోహన్ రావు, ఎంపీడీవో దివాకర్, పంచాయతీ సెక్రెటరీ గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే ఏడాది నుంచే అన్నదాత సుఖీభవ

రూ.20వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని వచ్చే ఏడాది నుండి ప్రారంభించట్టానికి ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటానికి చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందన్నారు. సాగు ఖర్చులు తగ్గించి పంట అధికోత్పత్తి ద్వారానే అది సాధ్యమవుతోందని చెప్పారు. ఆధునిక వ్యవసాయ విధానం, యాంత్రీకరణ, సేంద్రియ వ్యవసాయం పద్ధతులు అనుసరించడం ద్వారానే లాభాల బాట పట్టించవచ్చున్నారు. అందుకోసమే ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అగ్రతాంబులం వేస్తోందన్నారు. రైతు ఉత్పత్తులకు బహిరంగ మార్కెట్ లో ధర పథనమైనప్పుడు ప్రభుత్వమే కనీస మద్దతు ధరపై కొనుగోలు కేంద్రాల ద్వారా ఉత్పత్తులు కొనటం జరుగుతోందన్నారు. దాంతో బహిరంగ మార్కెట్ లో ధరలు పెరిగి కొనుగోలుదారులు ముందుకు వస్తారన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా చంద్రబాబు నాయకత్వం లోని ప్రభుత్వం చేదోడు వాదోడుగా నిలిస్తోందన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా తొలి విడతగా 126 మంది రైతులకు రూ.18.56 లక్షల విలువైన వ్యవసాయ పనిముట్లు అందచేయడం జరుగుతోందన్నారు. రాబోయే ఏడాది మరింత మందికి8 వీటిని విస్తరిస్తామన్నారు. గత టిడిపి ప్రభుత్వం లో వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆధారపడ్డ రైతులకు అమలు చేరిన పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. తిరిగి వాటిని పున్ప్రప్రారంభించి రైతులకు అండగా నిలవటానికి చంద్రబాబు కృషి చేస్తూన్నారన్నారు. అలాగే రైతు రథం కింద సబ్సిడీ ట్రాక్టర్స్ అందచేయాలని అసెంబ్లీ సమావేశాల్లో తాను ప్రస్తావించానన్నారు. వచ్చే ఏడాది నుండి రైతు రథాలు కూడా అమలు చేస్తారన్నారు. రైతుల బాగుకోసం పరితపిస్తున్న చంద్రబాబు ప్రభుత్వానికి మనమందరం అండగా ఉండాలని కోరారు. ఆయన నాయకత్వన్ని బలోపిత చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# గుమ్మేపల్లిలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సింగనమల మార్చి 29 మనంన్యూస్ :** సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సింగనమల నియోజకవర్గం బండారు శ్రావణ శ్రీ ఆదేశానుసారం అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వ కార్యదర్శి దేగల కృష్ణమూర్తి సర్పంచ్ దేగల లలితమ్మ ఆధ్వర్యంలో 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా దేగల కృష్ణమూర్తి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆనాడు అన్న నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి 43 సంవత్సరాలు పూర్తి అవుతుందని కానీ తెలుగు ప్రజల గుండెల్లో తెలుగుదేశం పార్టీ స్థిరంగా ఉందని ఇప్పుడు నారా చంద్రబాబునాయుడు పార్టీని ముందుకు నడిపిస్తున్నారని ఆయన కొరియాడారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దండు విజయ్ కుమార్ దేగల శ్రీనివాసులు కొయగూరపెద్దన్న గుమ్మేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు బాల్రెడ్డి మల్లికార్జున ఎర్రి స్వామి ఓబుళపతి లక్ష్మయ్య వడ్డే రామాంజనేయులు టి రామ్మూర్తి డి ఓబుళపతి డి శివయ్య రామాంజనేయులు బెస్తరంగయ్య శ్రీనివాస్ ఆచారి బ్రహ్మయ్య చారి పకీరప్ప చాకలి బాలన్న బెస్త సూర్యనారాయణ రంగనాయకులు ఓబులేసు నాగేంద్ర దేగల రమేష్ భరత్ మధు వడ్డే రాందాస్ వడ్డే బాలరాజు బెస్త ఈశ్వరయ్య గండే శ్రీనివాసులు పెద్ద ఉభయ ఆదిరెడ్డి మౌలాలి కొండారెడ్డి నరేంద్ర బాల బ్రహ్మచారి రోశయ్య పెద్ద పుల్లయ్య గజ్జి నల్లప్ప బండి నాగేంద్ర వెంకటేష్ దేగల హరి దేగల కిరణ్ తోట ఓబులేసు హేమంత్ కురుబ ప్రకాష్ తదితరులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మురుగు కాలువ సమస్య పరిష్కారం : డిఎల్‌పిఓ పరిశీలన

### – పనులను దగ్గరుండి పర్యవేక్షించిన హిందూపురం టిడిపి పార్లమెంటు కార్యవర్గ సభ్యులు నీరుగంటి చంద్రశేఖర్



**సోమందేపల్లి టౌన్ మార్చి 29 మనం న్యూస్ :** కొన్నేలుగా పరిష్కారానికి నోచుకోక జనావాసాల మధ్య ఇబ్బందికరంగా మారిన మురుగు నీటి కాలువ సమస్య పరిష్కారం, హిందూపురం టిడిపి పార్లమెంటు కార్యవర్గ సభ్యులు నీరు గంటి చంద్రశేఖర్ పరిష్కరించారు. మండల కేంద్రంలోని బాలాజీ నగర్ లో జనావసూల నడుమ మురికి కాలువ సమస్య నెలకొంది. ఈ విషయమై కొంతమంది కుల సంఘం నాయకులు, మరియు ప్రజలు పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీంతో కూటమి నాయకులు నీరు గంటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం ఉదయమే సమస్య ఏర్పడిన ప్రాంతాన్ని పరిశీలించి ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున మట్టిని తోలి చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బందులు తలెత కుండా మూసి వేయించడం జరిగింది. ఈ సందర్భంగాపెనుగొండ డిఎల్‌పిఓ శివ నారాయణ రెడ్డి, మేజర్ పంచాయతీ కార్యదర్శి రామాంజ నేయులు తో కలిసి కాలువ పూడిక పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల ఇళ్ల వారికి నోటీసులు జారీ చేశారు. ఇంట్లో ఉన్న మురికి కాలువ నీళ్లను బయటకు వదలకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదే పనిగా రోడ్డుపై వదిలితే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. వివాదాస్పదంగా మారిన బాలాజీ నగర్ ప్రాంతంలో ఎవరు కూడా వ్యర్థ పదార్థాలను బయటకు వేయ రాదని సూచించారు. అనవసరంగా అధికారులపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఇకమీదట వారిపై చర్యలు తప్పకుండా తీసుకుంటామన్నారు. ఏది ఏమైనా ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారుల మైనతాము,ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు.



# అంగరంగ వైభవంగా చౌడేశ్వరి దేవి పంచమ జ్యోతులు నిర్వహిస్తాం



### ఆలయ అభివృద్ధిలో ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య పాత్ర అమోఘం

**సోమందేపల్లి టౌన్ మార్చి 29 మనం న్యూస్ :**

ప్రతి ఏటా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సోమందేపల్లి మండల కేంద్రంలో నిర్వహించే చౌడేశ్వరి దేవి పంచమ జ్యోతుల ఉత్సవాన్ని ఈ ఏడాది ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త డిసి. ఈశ్వరయ్య పేర్కొన్నారు. తొగట వీర క్షత్రియులు ఆరాధ్య దైవం కొంగు బంగారమై విరాజిల్లు శ్రీ చౌడేశ్వరి దేవి పంచమ జ్యోతుల మహొత్స వాన్ని శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర చైత్ర శుక్ల తదియ మంగళ వారం నాడు వేలాది మంది భక్తుల నడుమ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరిస్తూ, భక్తులకు కనువిందు చేస్తామని ప్రకటించారు. మంగళవారం తెల్లవారుజాము మూడు గంటల నుండి అమ్మవారి పంచమ జ్యోతులు పాత ఊరు, ఆంజనేయ స్వామి సర్కిల్, పాత మెయిన్ బజార్, డియల్ రోడ్డు, మార్కెట్ రోడ్డు గుండా భక్తుల ఆనంద ఉత్సవం మధ్య నిర్వహిస్తామన్నారు. అమ్మవారి జ్యోతులను తలకెత్తుకున్న భక్తులు వారికి అనుగుణంగా అమ్మవారి సూత్రాలతో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ ఉత్సవంలో కర్ణాటక తమిళనాడు తెలంగాణ ఆంధ్ర



రాష్ట్రాలకు చెందిన వేలాదిమంది భక్తులు పాల్గొంటారని వారికి తగు రీతులు అన్ని సౌకర్యాలు సమకూరుస్తున్నట్లు ఆలయ ధర్మకర్త డిసి. ఈశ్వరయ్య విలేకరులకు తెలిపారు అంతేకాకఅమ్మవారిఆలయం చుట్టూ పెద్దఎత్తునప్రహరీగోడ, నిర్మిస్తున్నట్లు తెలిపారు. జ్యోతి సేవా సమితి కమిటీ సభ్యులు అన్ని విధాల అమ్మవారి ఉత్సవాలకు సహాయ సహకారాలు అందించడం విశేషం అన్నారు.

# పందుల దొంగలు అరెస్ట్



### – 30,000 నగదు స్వాధీనం – పరారీలో మరో ముగ్గురు

**బెలుగుప్ప మార్చి29 మనం న్యూస్ :** మండల కేంద్రం నందు ఉన్న బోయ రాజు అనే వ్యక్తికి చెందిన పందులను జనవరి 6వ తేదీ ఉదయం దొంగిలించారని ఆ విషయమై అతను కంప్లైంట్ ఇవ్వడంతో తాము కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశామని బెలుగుప్ప ఎస్ఐ శివ తెలిపారు.. ఇందులో భాగంగా నిన్నటి దినం అనగా శుక్రవారం రోజు గుండ్లపల్లి క్రాసింగ్ నందు ఇద్దరు వ్యక్తులు అనుమాన స్పదంగా తిరుగు తుండడంతో వారిని అరెస్టు చేసి విచారించగా ఈ వ్యక్తులే పందుల దొంగతనం చేసినట్లు తెలిసింద న్నారు. రాయదుర్గానికి చెందిన నాగరాజు (అలియాస్ )గబ్బర్ సింగ్, కళ్యాణ దుర్గానికి చెందిన ముత్యాలప్ప (అలియాస్) బాలరాజు అనే వ్యక్తులు పందులను దొంగతనం చేసి అనంతపురం పట్టణానికి చెందిన ఆది నారాయణ అనే వ్యక్తికి విక్రయించినట్లు వారు తెలిపారు. ఇందులో మరో ముగ్గురు నిందితులు ఉన్నట్లు ఆయన తెలిపారు. అరెస్ట్ అయిన ఇద్దరు వ్యక్తులు పందులను దొంగలించి అమ్మగా లక్ష రూపాయలు వచ్చాయని వారు తెలిపారన్నారు. అందులో 70000 ఖర్చు చేయగా 30వేల రూపాయలు వారి నుండి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇందులో మరో నిందితుడైన వెంకటేశులు అనే వ్యక్తిని కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గం పోలీసుల అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి జైలుకు పంపినట్లు ఎస్సై శివ తెలిపారు. మీరు దొంగతనం చేసేటప్పుడు ఎవరైనా చూసి వారి దగ్గరకు వస్తే బొలెరో వాహనంలో రాళ్లు సోడా సీసాలు ఉంచుకొని వారి పై దాడి చేసేవారన్నారు. పందుల దొంగతనంలో మరో ముగ్గురు నిందితుల ఉన్నారని వారికోసం గాలిస్తున్నామని ఎస్ఐ శివ తెలిపారు. అరెస్టు చేసిన ఆ ఇద్దరు నిందితులను కళ్యాణదుర్గం కోర్టు నందు హాజరు పరచడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ హెడ్ కానిస్టేబుల్స్ మల్లికార్జున, నరసింహులు పోలీసులు నాగభూషణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు

### – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి, మార్చి 29 మనం న్యూస్ :** జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు...తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు..ఈ ఉగాది ప్రజలందరిజీవితాల్లోవెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కలెక్టర్ ఆకాంక్షిం చారు. ఈ ఏడాది సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, అన్ని వర్గాల ప్రజలూ ఆనందంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు...అలాగే పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా, అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం గడిపిన ముస్లిం సోదర సోదరీమణులందరికీ జిల్లా కలెక్టర్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు..క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసంవిశిష్టత అని, దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దానధర్మాలు, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరింప చేసిన రంజాన్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులందరూ సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షిం చారు..అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సకల శుభాలు కలగాలని కలెక్టర్ పేర్కొన్నారు..

# గాయపడిన ఆశ వర్కర్‌కు ఆర్థిక సహాయం



**సింగనమల మార్చి 29 మనంన్యూస్ :** సింగనమల మండలం గోవిందరాయుల పేట గ్రామ సమీపంలో గత నెల రోజుల క్రితం ద్విచక్ర వాహనం నుంచి అదుపుతప్పి ప్రమాదవశాత్తు గాయపడిన సింగనమల గ్రామానికి చెందిన ఆశా వర్కర్ కు తరిమెల పి హెచ్ సి తరఫున 80 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ శంకర్ నాయక్ సి హెచ్ ఓ దివ్య సైలజ తిరుపాలమ్మ మరియు సింగనమల బెస్త సంఘం తరపున 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. తరిమెల పి హెచ్ సి డాక్టర్ శంకర్ నాయక్ మరియు మండల ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు గాయపడి చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన ఆశ వర్కర్ ను పరామర్శించారు అలాగే వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు ఎలా ఉండాలో సూచించారు అనంతరం త్వరగా కోలుకొని తమ సేవలు ప్రజలకు ఆశా వర్కర్గా అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తరిమెల పి హెచ్ సి శంకర్ నాయక్ ఈ హెచ్ ఓ దివ్య శైలజ తిరుపాలమ్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బూదిలి జిల్లా పరిషత్ హై స్కూల్లో 32 మంది విద్యార్థుల కు యూనిఫామ్ గైడ్స్ పంపిణీ

**గోరంట్ల మార్చి 29 మనంన్యూస్ :** బూదిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎం ఎస్ఆర్ఐ పథకములో భాగంగా విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్ ఆధ్వర్యంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిఫాంలను పంపిణీ చేశారు. బూదిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోస్కౌట్స్ అండ్ గైడ్స్ పథకమలో భాగంగా ప్రభుత్వముచే మంజూరు చేయబడిన యూనిఫామ్స్ ను పాఠశాలలోని 32 మంది విద్యార్థినీ, విద్యార్థులకు శనివారం పాఠశాల ప్రధానో పాధ్యాయులు వెంకటేశులు మరియు గణిత ఉపాధ్యాయుడు శ్రీరామ్ ప్రసాద్, భాస్కర్ రెడ్డి లతో పాటు స్కౌట్స్ ఉపాధ్యాయుడు పిడి వెంకటరమణనాయక్, గైడ్స్ టీచర్ అమతి ఫరీదాబేగం ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకం యూనిఫామ్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయానికి ఘనంగా భూమి పూజ

తప్ప ఏ ప్రాంతీయ పార్టీకి కోటి సభ్యత్వం లేదన్నారు. టీడీపీ అంటనే ఒక క్రమశిక్షణ కల్గిన పార్టీ అని.. పార్టీ ఖ్యాతిని, గౌరవాన్ని జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు మరింత పెంచారన్నారు. ఆదర్శవంతమైన సిద్ధాంతాలతో రాష్ట్ర ప్రగతి కోసం పని చేస్తోందన్నారు. టీడీపీ అంటనే నాయకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ అని.. ఈ రోజు ఉమ్మడి రాష్ట్రంలో అన్ని పార్టీల్లోని అన్ని పార్టీల్లోనూ టీడీపీ నుంచి వెళ్లిన వారే కీలకంగా ఉన్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మ్యానిఫెస్టోను అమలు చేస్తూ అభివృద్ధి వైపు నడిపిస్తుందన్నారు. దేశ ప్రగతిలో కూడా తెలుగుదేశం పార్టీ తన వంతు పాత్ర పోషిస్తుందన్నారు. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ అర్బన్ కార్యాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు అభినందనలు తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఈ పార్టీ పుట్టిందన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం నేటికీ పాటుపడుతోందన్నారు. జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు పార్టీ కోసం మరింత శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రం విడిపోతే రాజధాని లేక బస్సులో నుంచే పాలన సాగించిన నాయకుడు చంద్రబాబు అన్నారు. ఈ రాష్ట్ర భవిష్యత్ కు టీడీపీ ప్రభుత్వం ఎప్పుడూ కృత నిశ్చయంతో పని చేస్తుందన్నారు. ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గంగారాం, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సుందర్ మాట్లాడుతూ గత ఏడాది ఇదే రోజు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి పార్టీ టికెట్ ప్రకటించిందని.. ఇదే రోజున పార్టీ నిర్మాణానికి భూమి పూజ జరగడం సంతోషంగా ఉందన్నారు. దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలపడిందన్నారు. గతంలో పార్టీ కోసం ఒక కార్యాలయం నిర్మాణం చేయాలన్న ఆలోచన చేయలేదని..కానీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా చొరవ తీసుకుని అర్బన్ లో పార్టీ కోసం కార్యాలయ భవనం ఉండాలని ఇది చేపట్టారన్నారు. త్వరలోనే దీని నిర్మాణం పూర్తవుతుందని గంగారాం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో ఎస్పీ ఆదేశాలతో " సివిల్ రైట్స్ డే " నిర్వహణ

**అనంతపురం క్రైమ్ మార్చి 29 మనంన్యూస్** : చట్టాలు, పౌర హక్కుల గురించి గ్రామీణుల్లో అవగాహనఅనంతపురం జిల్లాలో ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు " సివిల్ రైట్స్ డే " ( పౌర హక్కుల దినోత్సవం) ను నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సంబంధిత సిఐ లు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులతో పాటు రెవెన్యూ, సాంఘిక సంక్షేమ శాఖ గ్రామ సచివాలయ కార్యదర్శిలు సంయుక్తంగా వెళ్లి రాజ్యాంగంలోని చట్టాలు, పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన చేశారు.




# ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం

**చెన్నేకొత్తపల్లి మార్చి 29 మనంన్యూస్ :** సికేపల్లి మండల వ్యాప్తంగా మరియు మండల కేంద్రము తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకను మండల తెలుగు దేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కేకు కట్ చేసుకుని టిడిపి జిందాబాద్, ఎన్టీఆర్ అమర్ రహే, పరిటాల రవన్న అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.టిడిపి నాయకులు మాట్లాడుతూ... సామాన్య రైతు బిడ్డ స్థాయి నుండి కోట్లాదిమంది అభిమానులు వెండితెర వెలుపుగా పూజించే తెలుగు సినీ రంగ అగ్రశ్రేణి నాయకుడికి స్థాయి వరకు పట్టుదల, క్రమశిక్షణ తో తెలుగుదేశం పార్టీ సామాన్య ప్రజల ఆధారాబి మానాలు పొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పరిటాల అభిమానులు పాల్గొన్నారు.



# అగళిలో ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అగళి, మార్చి 29 మనం న్యూస్ :** మండల కేంద్రమైన అగళిలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తొలుత బస్టాండ్ ఆవరణంలో ఉన్న కీర్తిశేషులు దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా' తెలుగుదేశం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ జెండా ఆవిష్కరించి టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు, అనంతరం నాయకులు మాట్లాడుతూ 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ..మన తెలుగుదేశం పార్టీ. 'అన్న' నందమూరి తారకరామారావు దివ్య ఆశీస్సులతో సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్యమానంగావెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణం.పీకపై కత్తిపెట్టినా 'జై తెలుగుదేశం' నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం. అన్నారు.తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన జెండా.తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిన జెండా.తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన జెండా.తెలుగు వారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఇచ్చిన జెండా.ఆడపడు చులకు అండగా నిలిచిన జెండా.రైతన్నల కన్నీరు తుడిచి వెన్నంటే ఉన్న జెండా.సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలతో రాజకీయానికి అర్థం మార్చిన జెండా బడుగు బలహీన వర్గాలకు రాజ్యా ధికారం తెచ్చిన జెండా. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా... మన పసుపు జెండా! అని నినాదాలు చేశారు.దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా తెలుగుదేశం స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు..ఆ తరువాత అని ప్రతి ఒక్కరు గుర్తించే పరిస్థితి ఉంది. ప్రజల జీవితాల్లో ఆ స్థాయి మార్పులు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశం.కోటికి పైగా సభ్యత్వాలతో అసాధారణ రికార్డును సృష్టించి...తెలుగువాడి పౌరుషంలా రెపరెపలాడుతున్న మన తెలుగు దేశం జెండాకు, ఆ జెండా మోస్తున్న కార్యకర్తలకు, నాయకులకు సెల్యూట్ చేస్తూ..చారిత్రాత్మక దినమైన నేటి రోజున...ప్రజా సేవకు పునరంకితం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు తిప్పేస్వామి, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షుడు కేఎన్ రమేష్, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కెంచప్ప యాదవ్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి జయప్ప, క్లస్టర్ ఇంచార్జ శివకుమార్,సర్పంచులు నరసింహమూర్తి, సన్నమ్మ రంగయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రాజ గోపాల్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూత రాజు, మాజీ సర్పంచులు రవికుమార్, నందరాజ నపల్లి నింగన్న, వైస్ ఎంపీపీ గాయత్రి హేమంత రాజ్, బ్యాడిగెర ఎంపిటిసి తనయుడు సురేష్,మాజీ ఎంపిపి లు నరసింహప్ప, మల్లేష్, మాజీ మండల అధ్యక్షులు షౌకత్ అలీ ఖాన్, మాజీ కో ఆప్షన్ మెంబర్ లు అల్లీఖాన్, రంగప్ప, సీని యర్ నాయకులు ఫ్లవర్ మర్చంట్ నారాయణప్ప, డాక్టర్ కృష్ణప్ప, శ్రీనివాసాచారి,గ్యారగొండనపల్లి దాసప్ప, రామచంద్రారెడ్డి,మాజీసర్పంచులు, మాజీ ఎంపి టిసిలు, నాయకులు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు,రేషన్‌డీలర్లు,ఫీల్డ్అసిస్టెంట్లు, కార్య కర్తలు, అభిమానులు,భారీ సంఖ్యలో పాల్గొన్నారు



# రైతుల కష్టాలను ఆసరాగా చేసుకుని అప్పుల ఊబిలోకి దింపుతున్న ప్రైవేట్ హౌసింగ్ లోన్ సంస్థలు

**కూడేరు మర్చి 29 (మనంన్యూస్):** మండల పరిధి లోని కుడేరు ఉరవకొండ నియోజక వర్గం లోనే అత్యంత వెనుకబడిన మండలం గా జిల్లా రికార్డుల లోనే పేరుంది.అలాంటి కుడేరు మండలం లో చాలా వరకు వ్యవసాయం మీద ఆధారపడి జీవనం సాగిస్తూ ఉన్నాయి.పెట్టిన పంటలకు రైతులకు గిట్టుబాటు ధర లేకుండా బాధ పడుతున్న సమయం లో ప్రైవేట్ హౌసింగ్ సంస్థలు రైతులను కలిసాయి.ఒక్క సరిగా మీ ఇంటి మీద హౌసింగ్ లోన్స్ ఇస్తాము ఎనిమిది లక్షల నుండి 15 లక్షల వరకు ఇస్తామని రైతులకు ఎరవేస్తారు.దీనిని నమ్మిన రైతు కొద్ది వరకు ఐనా అప్పుల ఉబి నుండి బయటకి రావాలని వెంటనే వారికి సరే అని ఆమోదిస్తాడు.అప్పటికి తెలియదు తాను పాతాళం లోకి దింపుతున్నారని.ఎందుకంటే ఒక రైతుకు మోసం చేయటం తెలియదు. అనుకున్నదే తడువుగా హౌసింగ్ రిజిస్టేషన్ ప్రక్రియ మొదలు అవుతుంది.ఆ తరువాత డాకుమెంట్స్ చార్జీలు ఇన్సూరెన్స్ అని దాదాపుగా 20000 నుండి 30000వరకు ఖర్చు చేయిస్తారు. అవి అన్ని కూడా రైతు తోనే చెల్లిస్తారు.ఇక లోన్ మొత్తం ఇచ్చిన తరువాత కంతులు 10 సంవత్స రాలు గడువుని నిర్ణయిస్తారు అంటే ఎనిమిది లక్షల గాను దాదాపుగా 11 వేల రూపాయలు కంతుగా




నిర్ణయిస్తారు లోన్ ఇచ్చిన మొదట రైతు పశువుల తీసుకొని వాటి పాలతో కంతులు కడుతూ వస్తాడు నాలుగు నెలల తర్వాత ఆవులు పాలు ఇవ్వడం ఆపివేసిన తర్వాత అప్పుడు మొదలవుతుంది కంతుకు డబ్బులు అందుబాటుకు రావు ఫీల్డ్ ఆఫీసర్ నుంచి మేనేజర్ వరకు అందరూ కంతుని అడగడానికి వస్తారు అప్పటికి రైతు ఎంతో ఓర్పుతో సహనంతో సమాధానం చెబుతూ వస్తాడు అయినా వినండి ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ ప్రతి నిధులు నువ్వు చేతకానప్పుడు ఎందుకు చూస్తున్నావు కట్టగలిగే దమ్ముంటే నువ్వు తీసుకోవాలి లేకుంటే లేదు ఇలా వారు వాడుతున్న పదజాలం అక్కడున్న వారి ఇంటి ముందు కాలనీ వారి ఇంటి ముందు అవమానం చేస్తారు ఇలాంటి పరిస్థితుల్లో కొంత డబ్బు సరికాక కాలనీవాసుల ముందు మాటల తూటాలతో రైతు మనకు గాయపరుస్తుంటారు అంతటితో ఊరుకోకుండా రైతు యొక్క ఇంటి ఆవరణంలోని గోడకు ఈ ఇల్లు పలానా సంస్థ ఆధీనంలో ఉందని బహిరంగంగా లీగల్ కు వెళ్లిందని రాస్తారు దీనితో రైతు అప్పు తీసుకున్నందుకు అవమానబరంతో మనసు కకావితలం అవుతుంది ఆఖరికి ఆత్మహత్య శరణమని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు ఇలా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా కుడేర మండల వ్యాప్తంగా ఏడు కోట్లకు పై మాటే ప్రైవేట్ హౌసింగ్ లోన్ సంస్థల హౌస్ స్టాండింగ్ ఉందంటే రైతుల నుంచి ఏమేరా లోన్లు ఇచ్చారు ఇట్టే అర్థమవుతుంది ఒక సంస్థకు తెలియకుండా మరొక సంస్థలో కూడా లోన్లు తీసుకున్నారంటే హౌసింగ్ లోన్ సంస్థ ప్రతినిధులు ఎంత గుడ్డిగా ప్రజలను మాయ చేస్తున్నారు ఇట్టే అర్థమవుతుంది ఇప్పటికైనా ప్రభుత్వం ఈ ప్రైవేట్ హౌసింగ్ లోన్ సంస్థల పైన కొరడా వేయించకపోతే భవిష్యత్తులో రాను రాను మరిన్ని ఆత్మహత్యలు చూడాల్సి వస్తుందని ప్రజాసంఘాల నాయకులు తెలియ జేస్తున్నారు ఇప్పటికైనా ఈ హౌసింగ్ లోన్ సంస్థల వేధింపులు అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో మండల వ్యాప్తంగా రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఉగాది శుభాకాంక్షలు

- శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది అందరికీ శుభాన్నివ్వాలని ఆకాంక్ష
- ప్రజలంతా ఈ ఏడాది సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతున్న ఎమ్మెల్యే
- సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందన్న ఎమ్మెల్యే



**అనంతపురం సిటీ ప్రతినిధి, మార్చి 29 మనం న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సాంప్రదాయాలకు ఉగాది పండుగ ప్రతీక అని.. తెలుగు లోగిళ్లు కొత్త శోభ సంతరిం చుకుంటాయన్నారు. కొత్త ఆశయాలు నెరవేరి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నవ్యోత్సా హంతో ఉగాది జరుపుకోవాలని ఆకాంక్షించారు. మనిషి జీవితం షడ్రుచుల సంగమం అని మనకు గుర్తు చేసే తెలుగువారి పండుగ ఉగాది అన్నారు. తీపి, చేదు కలిస్తేనే జీవితమని ఆయన పేర్కొ న్నారు. తెలుగు వారందరికీ ఈ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఐశ్వర్యానికి తీసుకొస్తుంద న్నారు. శ్రీ విశ్వావసు అంటే ఓ అర్థం ఉందని.. శ్రీ అనేది పవిత్రత, శుభత, ఐశ్వర్యాన్ని సూచిస్తుం దన్నారు. విశ్వావసు అంటే ప్రపంచానికి శు భములు అందుతాయని అర్థం అన్నారు. శ్రీవి శ్వావసు నామ సంవత్సరం శుభాన్ని, ఐశ్వర్యాన్ని అందించే సంవత్సరమని దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ ఏడాదిలో ఆదాయం పుష్కలంగా లభించేఅవకాశాలు ఎక్కువగా ఉన్నాయని.. అలాగే చాలామందికిఎక్కువగాశుభ ఫలితాలు వస్తాయ న్నారు. మన రాష్ట్రం కూడా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయకత్వంలో మరింత అభివృద్ధి చెందు తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# సజావుగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**హిందూపురం టౌన్ మార్చి 29 మనంన్యూస్ :** స్థానిక పురపాలక సంఘం సమావేశం హాల్ లో శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ రమేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశం సజావుగా సాగింది. ఈ సమావేశంలో తొలుత మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్,వైస్ చైర్మన్ లు పి.ఎస్.జబివుల్లా, బలరామ్ రెడ్డి, కమిషనర్ సంగం శ్రీనివాసులు, 12,13 వ వార్డు కౌన్సిలర్లు రహమత్ బీ, సునీత వెంకటేశ్వరరెడ్డి పట్టణ ప్రజలకు ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. తదిపరి అజెండాలో ప్రవేశపెట్టిన 11 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ ఖాళీ స్థలాలలో కొంతమంది కబ్జాదారులు దురాక్రమణ చేసుకొని అన్యాక్రాంతం చేస్తున్నారని వాటిపై వెంటనే. చర్యలు చేపట్టాలని మున్సిపల్ స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కౌన్సిల్ సభ్యులపై ఉందని 33 వ వార్డ్ కౌన్సిలర్ యన్.ఏ.శివ డిమాండ్ చేశారు. అందుకు స్పందించిన కమీషనర్ సంగం శ్రీనివాసులు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ మునిసిపల్ జాగాలను ఎవరూ దురాక్రమణ చేసుకోవడానికి



సాధ్యం కాదని అవి ముమ్మాటికీ మునిసిపాలిటీకి దక్కడం నిజమని అన్నారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో నీటి సమస్య నెలకొందని అర కొరగ సరఫరా చేస్తున్నారని ముక్కిడి పేట వార్డు సభ్యులు రోషన్ అలీ, 2 వ వార్డు చంద్ర, రైల్వే మల్లికార్జున కౌన్సిల్ ప్రస్తావనకు తీసుకొచ్చారు.అందుకు స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ పెనుగొండ దగ్గర ఉన్న గొల్లపల్లి రిజర్వాయర్ నుండి కొల్లకుంట దగ్గర ఉన్న ఉన్న స్టోరేజ్ ట్యాంక్ వరకు, అక్కడ నుండి పరిగి రోడ్డులో గల నీటి ట్యాంకు దగ్గర వరకు క్షుణ్ణంగా పరిశీలించి నీటి సరఫరాకు దోహదం చేస్తున్నామని తెలిపారు. చౌడేశ్వరి కాలనీ నందు మరువ కాలువపై నిర్మించిన ఐరన్ బ్రిడ్జిని మరమ్మతులు చేపట్టి అక్కడ ఉన్న ప్రజలకు సౌకర్యం కల్పించాలని వార్డ్ కౌన్సిలర్ చంద్ర కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సభ్యులు, అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**హిందూపురం టౌన్ మార్చి 29 మనంన్యూస్ :** శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో 43 వసంతాలు పూర్తి చేసుకొన్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హిందూపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాలుగు సింహాలు ఎన్టీఆర్ సర్కిల్ నందు పట్టణ తెలుగుదేశం మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ రమేష్ కుమార్, అంజినప్ప తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి జోహార్ ఎన్టీఆర్ అమర్ రహే ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఎన్టీఆర్ సర్కిల్ నందు పసుపు తోరణాలతో సుందరంగా అలంకరించిన సర్కిల్ నందు యన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుండి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ర్యాలీగా తారక రామ సర్కిల్ కి వెళ్లి అక్కడ యన్ టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూతెలుగువారు ఆత్మ వంచనకు గురవుతున్న రోజుల్లో తెలుగువాని ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి ప్రభుత్వ ఫలాలు సామాన్య పేదలకు అందాలి, నిజమైన ప్రజాస్వామ్య వ్యవస్థ బ్రతకాలి అనే మంచి సంకల్పంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు.సమాజమే దేవాలయం పేద ప్రజలే దేవుళ్ళు అంటూ పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలలోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి అనేక సంస్కరణతో ప్రజల మన్నులను పొందిందన్నారు. నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పార్టీ ఎంతో వైభవంగా వెలిగిం దన్నారు. అలాగే అనేక సంక్షోభాల్ని తట్టుకొని ప్రజల పక్షాన నిలబడింద న్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసమే ఆయుధంగ ప్రజలకుసేవ చేస్తున్న వికలాంగుడు

**సేవలకు గుర్తింపుగా తమిళనాడు ఆసియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్న పెద్దన్న..**

**కూడేరు మార్చి 29 మనంన్యూస్ :** ఏకుటుంబంలో అయిన వికలాంగుడుగ జన్మించే బిడ్డను కుటుంబమే చిన్న చూపుచూసేది,సభ్య సమాజం వారిని హేళన చేసేది,ప్రత్యేక అవసరాలు తీర్చే అవకాశం లేదు,బడికి వెళ్లిన సహ విద్యార్థుల ఈసడింపులు వారికి ఎదిరయేవి,ఇప్పటి లాగా వారికినడకలోను..ఇతర అవసరాలు తీర్చుకొని జీవితం సజావుగ గడిపేందుకు కృత్రిమ అవయవాలు అందుబాటులో లేవురవాణా కోసం నానా ఇబ్బందులు పడేవారు,ఊరు దాటీవెళ్లడం వారు ఎరుగరు,నానాటికీ పెరిగిన సాంకేతికత ఫలితంగ వారికి కూడ మూడు చక్రాల వాహనాలు,కృత్రిమ కాళ్ళు, మోటార్ వాహనాలు అందుబాటులోకి రాగ వికలాంగులు మరింత ఆత్మ విశ్వాసంతో సమాజంలోకి ముందుకి రావడానికి పెద్దన్న ఎంతో కృషి చేస్తూ వచ్చారు, ప్రభుత్వ ఉద్యోగాలలో పాఠశాలకళాశాల సీట్లలో రిజర్వేషన్,ఉపకార వేతనలు రాకున్న వికలాంగులకు వారి కోసం పోరాటం చేయడం వారి సంకల్పానికి ఆయుధంగ మారాయి. ఈక్రమంలో అంగవైకల్యం అనుభవిస్తూ మిగిలిన వికలాంగులకు అండగ నిలిచేందుకు సంఘం ఏర్పడింది. అది మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి, అక్కడి



నుండి రాష్ట్ర స్థాయికి ఎదిగింది. వారి హక్కుల కోసం ఆందోళనలు చేసి అనేకం సాధించడములో పెద్దన్న ఎంతో ముందు ఉండి కష్టపడి వారి హక్కుల కోసం పోరాటం పనిచేశాడు.ఎంతో మంది వికలాంగులు ఉన్నత ఉద్యోగులుగ ఎదిగారు. స్వశక్తితో వ్యాపార రంగంలో విజయంసాధించారు..ఇతరులకు భారం కాకుండ కుటుంబానికి వారే బాసటగ నిలిచారు.ఇలాంటి వారిలో వికలాంగుడు పెద్దన్న ఒకరు.వైకల్యాన్ని జయించి వికలాంగులు, సకలాంగుల సమస్యలపై నిరంతర పోరాటం చేశాడు.సంకల్పం ఉంటే సాధించలేనిది ఏది ఉండదని విజయానికి అంగవైకల్యం ఏమాత్రం అడ్డు కాదని, మనసుంటే మార్గముంటదని నిరూపించాడు.అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం ముద్దలాపురం గ్రామానికి చెందిన వికలాంగుడు ఓ.పెద్దన్న వికలాంగుల సంఘం ఏర్పాటు అయినప్పటినుండి వారి సమస్యలపై మండల, జిల్లా ,రాష్ట్రస్థాయిలో పోరాటాలు చేశాడు.ఆ సేవలో భాగంగానే జిల్లా రాష్ట్ర అవార్డులను దక్కించుకున్నాడు.ప్రజల సంక్షేమ కార్యక్రమాల్లో ముందడుగు వేస్తూ వికలాంగులకు స్కాలర్షిప్స్ ఇప్పించడం హాస్టల్లో చేర్పించడం స్కూళ్లల్లో చేర్పించటం వారికి బస్సు పాసులు ఇప్పించడం ట్రైన్ పాస్ లు,సదరం సర్టిఫికెట్లు, ఇలాంటి వాటితోపాటు పెన్షన్ల కోసం ధర్నాలు చేస్తూ పెన్షన్లు ఇప్పించడం మ్యారేజి ఇన్సెంటివ్ ఇప్పించడం సకలాంగుల విద్యార్థులకు భీమా వంటి వాటిలో సహకారం అందించడం విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించడం రైతులకు పంట నష్ట పరిహారం కోసం ఇన్పుట్ సబ్సిడీ కోసం ఇన్సూరెన్స్ ల కోసం ఇలా ఎన్నో రకాలుగ ప్రజల పక్షాన ఉండి పోరాటాలు చేసిన వికలాంగుడు పెద్దన్న సేవలు పోరాటాలను గుర్తించిన తమిళనాడు, ఆసియా దేశాల ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఓ.పెద్దన్నకు డాక్టరేట్ ప్రధానం చేశారు, పెద్దన్నకు డాక్టరేట్ రావడం పట్ల పలువురు ప్రశంసలు కురిపిస్తూ ఆయనను అభినందించి సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు...

# మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే రంజాన్ ఉపవాసాల ముఖ్యోద్దేశ్యం

**- డిసిసి అధ్యక్షులు యం.యచ్. ఇనాయతుల్లా**



**హిందూపురం టౌన్ మార్చి 29 మనంన్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు యం.యచ్.ఇనాయతుల్లా, కాంగ్రెస్ పార్టీ హిందూపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ యం.ఇ. కిఫాయతుల్లా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.కదిరి పట్టణంలో శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ గాంధీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా అధ్యక్షులు ఇనాయతుల్లాను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా యం.యచ్. ఇనాయతుల్లా మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఉగాది రంజాన్ పర్వదినాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రజలందరు సామరస్య పూర్వకంగా సన్నిహితంగా ఉండాలని కోరారు,ప్రతి రంజాన్ మాసంలో చేపట్టే ఇఫ్తార్ కార్యక్రమాలు ఆప్యాయత వెల్లివిరిసి ఆత్మీయ సంబంధాలు బలపడడానికి దోహదపడుతాయన్నారు.మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల ముఖ్యోద్దేశ్యమని అన్నారు. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందనిమతసామరస్యానికిప్రతీకగానిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీనాయకులు కార్యకర్తలు అభిమానులు తది తరులు పాల్గొన్నారు.

# ఆలయానికి ఎమ్మెల్యే విరాళం



**గుంతకల్లు మార్చి 29 మనంన్యూస్ :** పట్టణంలోని బెంచు కొట్టాల 33వ వార్డులో శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి 50,000/-రూ. ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందించేశారు.గుంతకల్ ఉన్న శ్రీ శ్రీ శ్రీ కోదండ రామస్వామి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ప్రాచీన గుడిని పునర్నిర్మాణం చేస్తున్న ఆలయాన్ని గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి పునర్నిర్మాణం కోసం విరాళం అందజేశారని అన్నారు.

# రాజీవ్ కాలనీలో ఘనంగా 43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**అనంతపురం మార్చి 29 మనం న్యూస్ :** విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నందమూరి తారక రామారావు పేద, బడుగు, బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకొని కూడు,గుడ్డ నినాదంతో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. శనివారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా,స్థానిక రాజీవ్ కాలనీ నందు అవుకు హరి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ రెడ్డి, రాష్ట్ర రజక సంఘం సభ్యులు శోభ, రాజప్ప ,వెంకటపతి, లింగమయ్య ,ప్రభాకర్ ,దాదా పీర్, శశికళ ,ఎంపీటీసీ రమీజా, పోతులయ్య,సాదిక్ వలి,రామకృష్ణ,ధనమూర్తి స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజునే ఛాలెంజ్ చేస్తున్నాను






**రాప్తాడు, మార్చి29,మనం న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజే ఛాలెంజ్ చేస్తున్నాను... అనంతపురం రూరల్ సమీపంలోని పాపంపేట స్థలం విషయంలో మా తప్పు ఉన్నట్టు నిరూపిస్తే.. రాజకీయాల నుంచి తప్పుకుంటానని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సవాల్ విసిరారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తల సమక్షంలో కీ శే నందమూరి తారక రామారావు, కీ శే పరిటాల రవీంద్ర గార్ల చిత్ర పటాలకు నివాళి అర్పించి, మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఆరోజు ఎన్టీఆర్ పిలుపుతోనే పరిటాల రవి రాజకీయాల్లోకి వచ్చారన్నారు. పరిటాల రవి మరణం తర్వాత కూడా మా కుటుం బానికి అన్నివేళలా అండగా ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని గుర్తు చేశారు. ప్రాణం ఉన్నంతవరకు ఎన్టీఆర్, నారా కుటుంబాలను మర్చిపోమని ఆమె స్పష్టం చేశారు. పార్టీ ఏదైతే ఆశయం కోసం ప్రారంభించారో.. ఎన్టీఆర్ మరణం తర్వాత కూడా ఆ ఆశయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనసాగిస్తున్నారన్నారు. పార్టీ పని అయిపోయిందని చాలామంది.. చాలా మాటలు మాట్లాడినా.. మళ్లీ ఉవ్వెత్తున ఎగసి పార్టీ

- మేం తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా
- మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత సవాల్
- రాప్తాడులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- కార్యకర్తల కష్టంతోనే పార్టీ విజయం.. మాకు ఈ స్థానం దక్కిందన్న సునీత
- పెద్ద సైకో దృష్టిలో పడటానికి చిన్న సైకో పాట్లన్నీ.. ఎమ్మెల్యే సునీత

గెలిచి చూపించిందని సునీత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సహకారంతో రాప్తాడు నియోజకవర్గంలో 10 నెలలలోనే 50 కోట్ల రూపాయలతో రోడ్లు నిర్మించడంతో పాటు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్తమాలు చేపట్టామన్నారు. నియోజకవర్గానికి ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు..

**ప్రకాష్ రెడ్డి ఇదే నా ఛాలెంజ్.. ఎమ్మెల్యే సునీత :** రామగిరి ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వ్యవహరించిన తీరుతో పాటు భూముల విషయంలో ఆయన చేసిన ఆరోపణల మీద పరిటాల సునీత మరోసారి నిప్పులు చెరిగారు. ప్రకాష్ రెడ్డికి ఎందుకు అంత భయం అని ప్రశ్నించారు. 8మంది ఎంపీటీసీలు తన పార్టీ వారు ఉన్నప్పటికీ.. వారిని ఇతర రాష్ట్రాలకు తరలించి ఎన్నో పాట్లు పడ్డారన్నారు. పైగా పోలీసులపై దురుసుగా ప్రవర్తిస్తూ తానేదో ధైర్యంగా నిలబడినట్టు నటిస్తున్నారన్నారు. ఇదంతా పెద్ద సైకో దృష్టిలో పడటానికి చిన్న సైకో చేస్తున్న ప్రయత్నాలని ఆమె అన్నారు. మాజీ ఎంపీ ఎక్కడ రాప్తాడు వచ్చి కూర్చుంటారోనన్న భయంతో ఇలాంటి డ్రామాలు వేస్తున్నారని సునీత అన్నారు. ఎక్కడైనా గొడవలు జరిగే అవకాశం ఉంటే బీసీ నాయకులను ముందుకు పంపుతుంరని.. అధికారంలో ఉన్నప్పుడు ఆయన అన్నలు ఇద్దరు దోచుకునేందుకు ముందుంటారన్నారు. బీసీలను, ఎస్సీలను వాడుకుంటూ మొదటి నుంచి రాజకీయాలు చేస్తున్న నాయకుడు ప్రకాష్ రెడ్డి అన్నారు. రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్ తో పాటు మరికొందరు పోలీసులపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారని.. దీనిపై పోలీసు శాఖ కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపుపాపంపేటసమీపంలోసుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలతో ఇళ్లు కూల్చివేస్తే.. దాని వెనుక తాామున్నట్టు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకన్నాదుర్మార్గమైన మాటలు మరొకటి ఉండవన్నారు. ప్రకాష్ రెడ్డి మాట్లాడితే అన్నీ పచ్చి అబద్ధాలే ఉంటాయని అన్నారు. ఒక రిటైర్డ్ జడ్జిగా వ్యవహరించిన వ్యక్తి కూడా ఇలా మాట్లాడటం సరైనది కాదన్నారు. ఈ విషయంలో తాము తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటామని ప్రకాష్ రెడ్డికి సవాల్ విసిరారు. ఇకనైనా ప్రకాష్ రెడ్డి తన పద్ధతి మార్చుకోవాలని.. లేదంటే తన స్వగ్రామం సహా నియోజకవర్గంలో ఎక్కడా అడుగుపెట్టకుండాచేస్తామని హెచ్చరించారు.

# మార్కెట్ యార్డు చైర్మన్ గురుమూర్తికి ఘన సత్కారం

- అడవి జంతువులకు బలైన బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ



**మడకశిర, మార్చి 29,మనంన్యూస్:** మడకశిర మార్కెట్ యార్డు చైర్మన్ గా నియమితులైన బిఎస్ గురుమూర్తిని ఎమ్మెల్యే ఎఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తిలు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. వారు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఇటీవలే కాలంలో చిరుతపులి దాడిలో తమ మూగ జీవాదులను కోల్పోయి నష్ట పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన నష్ట పరిహారం చెక్కులను శనివారం వారు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో నష్ట పోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూఅండగా నిలుస్తుందన్నారు. చిరుత దాడిలో తమ మూగ జీవాదులు పోగొట్టుకున్నబాధిత కుటుంబాలకు అటవీశాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్లు, స్థానిక పారెస్ట్ సెక్షన్ అధికారి కుళ్లాయప్ప, బాధిత కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీసు బృందాలచే విస్తృతంగా తనిఖీలు

**అనంతపురం క్రైమ్ మార్చి 29 మనంన్యూస్ :** జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది రాత్రి వేళల్లో గస్తీ విధులు ముమ్మరం చేశారు. నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలా పాల కట్టడి, ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక పోలీసు బృందాల ఆధ్వర్యంలో ఆయా పోలీసులు నిఘా తీవ్రం చేశారు. జిల్లాలో ఉన్న జాతీయ/రాష్ట్రీయ/జిల్లా రహదారులపై మరియు టోల్ గేట్స్ వద్ద ఆయా పోలీసులతో పాటు స్పెషల్ టీమ్స్ ఆధ్వర్యంలో కొనసాగిన వాహనాల తనిఖీలువాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి రవాణా వివరాలు, కొత్త వ్యక్తుల వివరాలు ఆరా తీసి అక్రమ రవాణా కట్టడికి పోలీసులు చర్యలు చేపట్టారు. బీట్ తనిఖీ అధికారులు తరచూ బీట్ పాయింట్స్ తనిఖీ చేసి, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎటువంటి నేరాలు జరగకుండా పకడ్బందీగా గస్తీవిధులునిర్వర్తించేలా జాగ్రత్తలు తీసుకున్నారు. నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేసి అనుమానాస్పద/కొత్త వ్యక్తుల యొక్క వివరాలు ఆరా తీశారు. పాత నేరస్తులు,అనుమానితులు,చెడునడతకలిగినవారిపై నిఘాను కొనసాగించారు. దొంగతనాలు,గంజాయిఅక్రమ రవాణా, అక్రమ మద్యం, చట్టవ్యతిరేఖ/ అసాం ఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచుతూ కట్టడి చేస్తున్నారు. పెట్రోలు బంకులు, దేవాలయాలు, లాడ్జిలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఏటిఎం సెంటర్లు,బ్యాంకులు,ఇతరముఖ్యవ్యాపార సముదాయాలు వద్ద అప్రమత్తంగా తిరుగుతూ అనుమానాస్పద వ్యక్తులను విచారించి తనిఖీ చేస్తున్నారు. అపరి చితులు,అనుమానితులనులోతుగాచెక్‌చేస్తున్నారు.రాత్రిపూటదొంగతనాలు, అల్లర్లు/ గొడవలుజరగకుండా,కారణంలేకుండారాత్రివేళ తిరిగే ఆకతాయిల పై మద్యం సేవించివాహనాలునడిపేవారిపైచట్టపరమైనచర్యలు తీసుకుంటున్నారు.

# మట్టి పరీక్షల ద్వారా సమగ్ర ఎరువుల యాజమాన్యంపై శిక్షణా కార్యక్రమం



**కూడేరు) మార్చి 29 మనంన్యూస్ :** కూడేరు మండల పరిధిలోని కమ్మూరు రైతు సేవా కేంద్రము లో గ్రామ రైతులకు భూసార కేంద్రం, వ్యవసాయ అధికారి శ్రీనాథ రెడ్డి ఆధ్వర్యంలో మట్టి పరీక్షల ఆధారంగా ఏవిధంగా సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలి అను అంశం మీద శిక్షణా కార్యక్రమం రైతులతో కలిసి ఏర్పాటు చేయడం జరిగింది. వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమాలు కేంద్ర మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖల ద్వారాఅమలవుతున్న భూ సార పరిరక్షణ పథకం లో భాగంగా జరుగుతున్నాయనిరైతులు తమ వ్యవసాయ భూముల్లో ఆరుతడి పంటలకు 3 సంవత్సరాలకు ఒకసారి, నీటి వసతితో పండే పంట భూములకు ప్రతి 3 పంటలకు ఒకసారి ఖచ్చితంగా మట్టి పరీక్షలు చేయించాలని తెలిపారు.అలాగే ఈ మట్టి పరీక్షల కోసం మట్టి నమూ నాలను ఏ విధంగా సేకరించాలి ,ఎక్కడ సేకరించకూడదు, మట్టి నమూనాలు సేకరించడంలో ఏ జాగ్రత్తలు పాటించాలి మొదలగు విషయాలను తెలియచేసారు.ఈ సంవత్సరం కేంద్రప్రభుత్వంసుమారు 37000 కోట్ల రూపాయలను రసాయనిక ఎరువులను ఇతర దేశాల నుండిదిగుమతి చేసుకు నేందుకు కేటాయించిందనితెలిపారు.రైతులు అన్ని పంటలకు వాడే యూరియా అసలు ధర సుమారు 1416.50/- రూపాయలు కానీ కేంద్ర ప్రభుత్వం1150/- రూపాయలు ప్రతి బ్యాగు మీద సబ్సిడీ ఇస్తూ చిన్న సన్నకారు రైతులను దృష్టిలో వుంచుకొని కేవలం 266.50 రూపాయల యూరియా సంచిని రైతులకు అందజేస్తుందని,కానీ చవకగావుందని రైతులు యూరియాను కావలసిన మోతాదు కన్నా అధికంగా వాడటం వల్ల అలాగే కాంప్లెక్స్ ఎరువులు వాడవలసిన మోతాదు మించి వాడటం వల్ల చీడ పీడల సమస్యలు, భూములు నిస్సారం కావడమే కాక దిగుబడులు గణనీయంగా తగ్గి రైతులు నష్ట పోవడమే కాక తీవ్ర వాతావరణ మార్పులకు కూడా దారితీసి వ్యవసాయ రంగం దెబ్బ తింటుందని, కాబట్టి రైతులు శాస్త్రీయంగా ఆలోచించి మట్టి పరీక్షల ఆధారంగానే సమగ్ర ఎరువులయాజమాన్యం విధానాలు అవలంభించి తద్వారా సుస్థిర దిగుబడులు సాధించాలని తెలియ చేసారు. ఈకార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ఎంపీఈఓ రమాదేవి గ్రామ సర్పంచ్ చిన్న రంగారెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు...

# మహిళల సంక్షేమం అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- మహిళలు అన్ని రంగాలలో రాణించాలి
- ఎమ్మెల్యే రాజు



**మడకశిర, మార్చి 29,మనంన్యూస్:**
మహిళల సంక్షేమం, అభివృద్దే ఎన్డిఏ కూటమి ప్రభుత్వ ద్యేయమని ఎమ్మెల్యే, టీటీడీ సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు. మడకశిర పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ కార్యాలయం ఆవరణంలో సీడీపీఓ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తో పాటు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకెళుతున్నా రన్నారు. కుటుంబాన్ని ముందుకు నడపడంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నరన్నారు. కుటుంబాన్ని నడిపే మహిళ, ఆదాయాన్ని కూడా సంపాదించేందుకు ముఖ్యమంత్రి అనేక పథకాలను భవిష్యత్తులో తీసుకొస్తున్నారని తెలిపారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా మహిళలు ఇంటివద్దే ఉండి డబ్బులు సంపాదించే అవకాశాలు కూడా రాబోతున్నాయన్నారు. మహిళలు తమకు అందివచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అన్ని రంగాలలో రాణించాలన్నారు. మహిళల ఆరోగ్యం, విద్య, ఉపాధి, ఉద్యోగావకాశాల విషయంలో ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని వేళల సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి



అధికారులు,నగర పంచాయతీ కమిషనర్ వై. రంగస్వామి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, అంగన్వాడీ సూపర్ వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ





**అనంతపురం, మార్చి 29 మనంన్యూస్ :** ఉగాది, రంజాన్ పండుగ సందర్భంగా నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో నగరంలోని వివిధ కాలనీలలో నివసిస్తున్న పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. దాదాపు రూ.20 వేల ఖర్చుతో 20 హిందు, ముస్లిం పేద కుటుంబాలకు సరుకులను అందించారు. వివిధ కాలనీలలో సరుకులను ఆటోలో తీసుకొని పేద కుటుంబాలను ఎంపిక చేసుకొని, వారి జీవన విధానాన్ని పరిశీలించి నిత్యవసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. ఉగాది, రంజాన్ పండుగలను సంతోషంగా చేసుకోవాలనే మంచి సంకల్పంతో నిత్యసురభి, పుట్టినిల్లు ఆశ్రమం నిర్వాహకులు సాయిఆదిత్య కన్‌స్ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురళీకృష్ణ, దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఆపదలోను, అవసరంలోను ఉన్న పేదలకు వీలున్న ప్రతి ఒక్కరు సహాయం చేయాలని కోరారు. నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్‌కు దాతల సహకారం మరువలేనిదన్నారు. ముందుగా ట్రస్ట్ సభ్యులకు, ప్రజలకు ముందుగా ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిడగల్లు శ్రీ నరసింహస్వామికి విశేష పూజలు



**అమరాపురం,మార్చి 29,మనంన్యూస్:** అతి పురాతనమైన నిడగల్లు క్షేత్రం కొండలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారికి నూతన సంవత్సరం తొలి అమావాస్య శనివారం విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ తెలిపారు. ఉదయం వివిధ అభిషేకములు జరిపి ప్రత్యేక అలంకరణచేసి,నైవేద్యంసమర్పించి మహా మంగళహారతి,తీర్థ ప్రసాదం వినియోగించారు. ఈ కార్యక్ర మంలో ఈప్రాంత భక్తులే కాక, కర్నాటక, ఉమ్మడి అనంతపురంజిల్లాలకుచెందిన వివిధ ప్రాంతాల నుంచిఅధికసంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ రత్నకు శుభాకాంక్షలు

– అర్బన్ సీఐ నగేష్ బాబు

**మడకశిర, మార్చి 29,మనంన్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా పోలీసు బాస్ శ్రీమతి వి. రత్నకు మడకశిర అర్బన్ సీఐ ఎస్. నగేష్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. మడకశిర అర్బన్ సీఐగా ఇటీవలే బాధ్యతలను చేపట్టిన నగేష్ బాబు శనివారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి ఎస్పీ కార్యాలయంలో శనివారం ఆయనమర్యాదపూర్వకంగాకలసిపూలబొకేనందించికృతజ్ఞతలు తెలియజేసారు. ఈసందర్భంగాఎస్పీమాట్లాడుతూప్రశాంతతకుమారు పేరైన మడకశిరలో శాంతిభద్రతలు పరిరక్షణకు ప్రజలతో మమేకమై పూర్తి స్థాయిలో పాటు పడాలన్నారు. కర్నాటక సరిహద్దులో ఉన్న మడకశిర ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలనకు ఎలాంటి వత్తిడిలకు తలొగ్గకుండా కఠిన చర్యలు చేపట్టాలనిఎస్పీఈసందర్భంగా పలు సూచనలు, సలహాలునిచ్చినట్లు తెల్సింది.



# పేదల ఆకలి తీర్చిన ఘనుడు ఎన్టీఆర్





- పెద్దాయన అమలు పర్చిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం
- తాతకు తగ్గ మనవడిగా కార్యకర్తలకు అండగా లోకేష్ అడుగులు
- ఎమ్మెల్యే, టీటీడీ సభ్యులు ఎంఎస్ రాజు

**మడకశిర, మార్చి 29,మనంన్యూస్:** రాష్ట్ర ప్రజలు అతి కష్ట కాలంలో ఆకలితో అలమటిస్తున్న నేపథ్యంలో రూ 2లకే కిలో బియ్యం పథకం తీసుకొచ్చి పేదల ఆకలి తీర్చిన ఘనుడు నందమూరి తారక రామారావునని ఎమ్మెల్యే, టీటీడీ సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా శనివారం టిడిపి ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం నకు ఆయన పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి పార్టీ శ్రేణులు కలసి పార్టీ ఆవిర్భవ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు, ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూస్వర్గీయ ఎన్టీఆర్ వ్యక్తి కాదని, ఆయన ఒక మహా శక్తిన న్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేడు దేశంలో అమలవుతున్నా యన్నారు. ఎన్టీఆర్ ఇచ్చిన స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం దిశగా పరుగులు పెట్టిస్తున్నారన్నారు. బీసీలకు రాజ్యాధికారం, మహిళలకు ఆస్తిలో సమానహక్కు, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, జనతావస్త్రాల పంపిణీ, పక్కాఇళ్ల నిర్మాణం వంటి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన పెద్దాయన ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించార న్నారు. మహానాయకుడుగా మరువలేని నాయకుడిగా ఎన్టీఆర్ చరిత్రలో నిలిచిపోయారని ఆయన గుర్తు చేసారు. తాతకు తగ్గ మనవడిగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటి, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ పార్టీ కార్యకర్తల అండగా నిలుస్తూ ముందడుగు వేస్తున్నారన్నారు. ఎన్టీఆర్ ఆశయా సాధనల కోసం మనమందరం తనవంతు బాధ్యతగా పాటుపాడుదామని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, పార్టీ ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గుంతకల్లు మార్చి 29 మనంన్యూస్ :** స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించి తెలుగుదేశం పార్టీ నేటికీ 43సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణం 25వ వార్డులో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గుమ్మనూరు జయరాం మరియు కూటమి నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కూడు, గూడు,గుడ్డ అనే నినాదం తో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ని స్థాపించడం జరిగింది అని ఈ పార్టీ లో ఉండడం నిజంగా తమ అదృష్టంగా భావిస్తున్నాను అని పెత్తందార్లు రాజ్యం ఏలుతున్న సమయంలో ఎన్టీఆర్ టీడీపీ పార్టీ స్థాపించి పేదలకు అండగా నిలిచారాని వారి ఆశయాలని ప్రస్తుతం పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని అన్నారు. టీడీపీ పార్టీ కార్యకర్తల పార్టీ అని కచ్చితంగా కష్టపడిన వారికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు బోయ అరుణ ,ఉడుదల ప్రభాకర్ మార్కెట్ డైరెక్టర్ కె సి హరి, నారా లోకేష్ జాతీయ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్ నందీశ్వర్ ,గుంతకల్లు పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం



**అమడుగురు మార్చి 29 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కన్వీనర్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 1982వ సంవత్సరం మార్చి నెల 29వ తేదీన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మాజీఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు డీలర్లు వార్డ్ మెంబర్లు భారీ సంఖ్యలో పాల్గొని తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరిం చారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి ఏపీయూ ఎఫ్ఐడిసి రాష్ట్ర సభ్యులు కాలె నాయక్ మాట్లాడుతూ ప్రపం చంలోనే ప్రఖ్యాతిగాంచిన ఆంధ్రుల హృదయంలో ప్రతి ఆడపడుచుకు అన్నగా గుర్తుంది పోయే విధంగా అందరి మనసులు పొందిన మన మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి మన ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు అదృష్టంగా భావించాలని ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రాష్ట్ర బడుగు బలహీన వర్గాల కులాలకు ఎనలేని సంక్షేమ పథకాలు రాజకీయ రంగాలలో మంచి గుర్తింపు ఇచ్చి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి చిరస్థాయిగా వారి మనసులో నిలబడిపోయారని అలాంటి మహానుభావులు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో చేతులు కలిపి ఆంధ్రప్రదేశ్ నవ్యాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దాలని ముఖ్య ఉద్దేశంతో ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేసి ప్రపంచ వ్యాప్తంగా ఆంధ్రప్రదేశను సస్యశ్యామలం గా ఉంచాలని వారి ఆదేశాల మేరకు పుట్టపర్తి శాసన సభ్యు రాలు పల్లె సింధూర రెడ్డి మాజీ ముఖ్య మంత్రి పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పల్లె రఘునాథరెడ్డి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ ఉంటున్న అలాంటి కుటుంబానికి మనం జీవితాంతం వారి వెంటే ఉండి వారి అడుగుజాడల్లో నడుచుకోవాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎక్స్ మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ కడపల కృష్ణారెడ్డి మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి కృష్ణారెడ్డి రామచంద్రారెడ్డి విశ్వనాథరెడ్డి దొడ్డమ్ మూర్తి దొడ్డమ్ అశోక్ సురేంద్ర ఈశ్వర్ రెడ్డి రామచంద్ర తిరుపాల్ రామచంద్ర బజంతరి మూర్తి డైమండ్ అంజి డీలర్లు అంజి ఈశ్వరప్ప అబ్దుల్ రఫి రెడ్డప్ప ప్రసాద్ కృష్ణారెడ్డి వల్లి కిష్టప్ప రాజారెడ్డి గోపాల్ బాబు నాయక్ భాస్కర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి నారాయణస్వామి డైరి శ్రీనివాసులు రంగప్ప రామాంజులు ఆర్ఎంపీ డాక్టర్ రవి శ్రీనివాసులు సిద్దు తదితర మండల పార్టీ నాయకులు సీనియర్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# రుణం తీర్చుకోటానికి.. ప్రతి క్షణం పనిచేస్తా

– తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభలో ప్రభుత్వ విప్ కాలవ





**రాయదుర్గం మార్చి 29 మనం న్యూస్** : ఆపదలో పార్టీ జెండమోసిన ప్రతి కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోటానికి ప్రతి క్షణం పని చేస్తానని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు భరోసా ఇచ్చారు. ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కించటానికి ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాయదుర్గంలోని పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పులమాలాలువేసి ఘననివాళి అర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఫంక్షన్ హాలులో పార్టీ నాయకుల, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఎంపిక చేసిన పార్టీ సీనియర్ నేతలను శాలువా, మొమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర రాజకీయాలను మార్చుతున్న బలమైన రాజకీయ శక్తిగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి 1982 మార్చి 29నలో అంకురార్పణ జరిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలు, ఇతరత్రా వెనుకపడ్డ తరగతుల వారిలో ఓ రాజకీయ చైతన్య స్ఫూర్తిని స్వర్గీయ నందమూరి తారక రామారావు తీసుకొచ్చారన్నారు. ప్రజాక్షేత్రంలో తిరుగులేని రాజకీయ శక్తిగా తెలుగుదేశం పార్టీని నడిపించటానికి ఎన్టీఆర్ తన శేష జీవితాన్ని దారపోసారన్నారు. ఆ రోజు ఆయన చూపినదారి ఎందరికో రాజకీయ పాఠాలు నేరవటానికి దోహదపడుతోందన్నారు. బలమైన రాజకీయ వ్యవస్థను సృష్టించి సామాన్యుడి చేతుల్లోకి అధికారం తీసుకొచ్చారన్నారు. టిడిపి ఆవిర్భావానికి ముందు కేవలం కొన్ని వర్గాలు, కుటుంబాలకే రాజకీయాలు పరిమితమయ్యేవన్నారు. అట్టడుగు వర్గాల అణచివేత, వెనుకబాటు, శ్రమజీవుల కన్నీటి కష్టం నుంచి పుట్టుకొచ్చిన పార్టీకి ఆనాటి నుండి నేటి వరకు కార్యకర్తలే నిజమైన బలమన్నారు. ఎన్ని విపత్కర పరిస్థితులు, ఆటుపోట్లు ఎదురైన దైర్యంగా ఎదుర్కొంటూ పార్టీ జెండా పట్టిన ప్రతి కార్యకర్తకు ఇది పండుగ రోజన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తూ కోట్ల మంది అభిమానులను సంపాదించుకుందన్నారు. అంచెలంచలుగా ఎదిగి నేడు చంద్రబాబు నాయకత్వం లో దేశంలోనే గొప్ప రాజకీయ శక్తిగా ఎదిగిందన్నారు. నేడు టిడిపి పార్టీలో, చంద్రబాబు ఆధ్వర్యంలో పని చేస్తున్నామని చెప్పుకోవడం ప్రతి ఒక్కరూ గర్వపడే విషయమన్నారు. 2004 నుండి పదేళ్ల వరకు, 2019- 24 వరకు అధికారం లేకున్నా 2024లో తిరుగులేని మెజార్టీతో గెలిపించారన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పార్టీ పని చేస్తోందన్నారు. వెనుకపడ్డ రాయదుర్గం నియోజవర్గాన్ని అభివృద్ధి చేయటమే తన ముందున్న లక్ష్యమన్నారు. వైకాపా దుర్మార్గాలతో నలిగిపోయిన కార్యకర్తలను ఆదుకోటానికి సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తామని చెప్పారు. నష్టపోయిన వారందరినీ ఆదుకోవాలని ఉన్నా.. ఆర్థిక ఇబ్బందులతో ఒక్కో సారి న్యాయం చేయలేకపోతున్నందుకు ఎంతో భాదగా అనిపిస్తోందన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోటానికి ప్రత్యేక నిధి ఉండాలనే ఉద్దేశంతో నిధి ఏర్పాటు చేస్తున్నట్లు కాలవ వివరించారు. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని, వారి కష్ట సుఖాల్లో పలుపంచుకొంటానని హామీ ఇచ్చారు. పార్టీలో పని చేస్తున్న వారికి త్వరలో గుర్తింపు కార్డులు ఇస్తామన్నారు.



## మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ : వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత

**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 29 మనం న్యూస్ :** మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ నిలుస్తుందని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని కొవూర్ నగర్ నిమ్రా మసీదులో నగర మేయర్ మహమ్మద్ వసీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షలను విరమింపజేశారు. అనంతరం ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.



# ప్రజల అకాంక్షలకు ప్రతిబింబం తెలుగుదేశం పార్టీ

అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం మార్చి 29 మనంన్యూస్ బ్యూరో:** ప్రజల అకాంక్షలకు తమ తెలుగుదేశం పార్టీ ఓ ప్రతిబింబమని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ తన పార్లమెంట్ క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అనంతపురం జిల్లా పార్టీ కార్యాలయంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కార్యాలయంలో తెలుగుదేశం జెండా ఆవిష్కరించి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని, ఇది ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబమన్నారు.43 ఏళ్లుగా ప్రజాసేవలో అగ్రగామిగా నిలిచి, అనేక సంస్కరణలను ప్రవేశపెట్టి, తెలుగు ప్రజల గుండె చప్పుడుగా కొనసాగుతోందన్నారు. ఎన్టీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వబడిందన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఘనత తమ తెలుగుదేశంపార్టీదేననిఅన్నారు. నారా చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో రాష్ట్రాభివృద్ధి,టెక్నాలజీ,పారిశ్రామికీకరణలోదేశానికిఆదర్శంగా నిలుస్తున్నామన్నారు. తెలుగు దేశం పార్టీ విజయానికి మూలకారణం కార్యకర్తలేనని



అన్నారు.పార్టీపట్లకార్యకర్తల అంకితభావం, నిరంతర శ్రమ,పార్టీ బలోపేతానికి ముఖ్య హేతువన్నారు. ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీకి వెన్నెముకలా ఉంటూ, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాల న్నారు. అభివృద్ధి, సంక్షేమం అనే రెండు కళ్లతో రాష్ట్రాన్ని నడిపించే నేత నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ ల నాయకత్వాన్ని మరింత బలపరచడం మనందరిబాధ్యతయనిఎంపీఅంబికాలక్ష్మినారాయణ పేర్కొన్నారు. జిల్లా టి.డి.పి అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, సింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవ రెడ్డి,నాయకులు ఆలం నరసా నాయుడు, మాజీ కార్పొరేటర్లు, మహిళా నాయకులు, రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జడ్పీ పర్యవేక్షక అధికారిణి ఉషా కుమారి పదవీ విరమణ

సత్కరించిన జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ



**అనంతపురం మార్చి 29 మనం న్యూస్ ప్రతినిధి** : జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం పర్యవేక్షక అధికారిణిగా పనిచేస్తున్న ఉషా కుమారి పదవీ విరమణ చేయడంతో శనివారం సాయంత్రం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉషాకుమారిని సన్మానించారు. ఈ సభలో ఉమ్మడి అనంతపురము జల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి వారి జీవితంలో పదవీ విరమణ అనివార్య మన్నారు. ఉషా కుమారి ఉద్యోగ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, జిల్లా పంచాయితీ రాజ్ శాఖ లో ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఆమె వ్యక్తిగతంగా చాలా సౌమ్యులన్నారు. పదవీ విరమణ అనంతరం ఆమె శేష జీవితం ఆనందంగా, సుఖ సంతోషాలతో సాగాలని, కుటుంబ సభ్యులతో ఆమె హాయిగా గడపాలని జడ్పీ ఛైర్పర్సన్ ఆకాంక్షించారు. పదవీ విరమణ చేసిన ఉషా కుమారిని శాలువా పూల మాలలతో ఆత్మీయ సన్మానం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఇంచార్జ్ సి.ఇ.ఓ రామచంద్రా రెడ్డి, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారిణి వెంకట సుబ్బయ్య, కార్యాలయ పరిపాలనాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ,టిడిపి శ్రేణులు



**మడకశిర, మార్చి 29,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని కొత్త మసీద్ లో శనివారం ముస్లిమ్ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి, టిడిపి శ్రేణులు హాజరయ్యారు. ముస్లిమ్ పెద్దలు,సోదరులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు సంప్రదాయబద్ధంగా టోపీ ధరించి మత పెద్దలు, ముతువల్లిలు, ముస్లిమ్ సోదరులతో కలసి వారు ప్రార్థన చేపట్టారు.ముస్లిమ్ సోదరులకు వారు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగా సందర్భంగా శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం వారిని ముస్లిమ్ సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, టిడిపి శ్రేణులు, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో వాస్తు పండిత్ ధనుంజయ స్వామికి ఘన సన్మానం

**మడకశిర, మార్చి 29,మనంన్యూస్:** మడకశిర భూమానంద శ్రమం వ్యవస్థాపకులు, ప్రముఖ వాస్తు పండితులు చందకచర్ల ధనుంజయ స్వామికి హైదరాబాద్ లో ఘన సన్మానం చేసినట్లు ఆశ్రమం నిర్వాహకులు రవిచంద్ర తెలిపారు. మడకశిర పట్టణం సమీపంలోని పెనుకొండ రోడ్డులో గల భూమానంద శ్రమంలో ప్రతి నెల 3వ తేదీన నిర్వహించే వాస్తు ఉచిత సలహాలు, సూచనలు కార్యక్రమానికి కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు తదితర రాష్ట్రాలకు చెందిన వివిధ ప్రాంతాల నుంచి వాస్తు సలహాలు కార్యక్రమానికి హాజరై ప్రజలు వారి నివాసల్లో వాస్తు దోష నివారణలు ,కొత్త నిర్మాణములకు స్కెచ్ లు తదితర వారి వారి అవసరాల నిమిత్తం బాధితుల అభ్యర్థన మేరకు స్వామి వారి వారి ప్రాంతాలకు వెళ్లి నిర్మాణములకు స్వామి ముందుండి పాయాలు వేయడం,వాస్తు దోష నివారణ, వాస్తు సలహాలు ఇవ్వడం పట్ల బాధితులకు అంతా మంచి జరుగుతుండడం పట్ల స్వామీజీకి ఘన సన్మానాలు చేయడం విశేషం. దీనిలో భాగంగానే హైదరాబాద్ లో ఓ కుటుంబానికి స్వామి వాస్తు సలహాలు కలసి రావడంతో ఆ కుటుంబం స్వామీజీని ఘనంగా సన్మానించడం విశేషం.



# ‘ నేటి తరానికి ఆదర్శం - అజయ్ ప్రస్థానం’

▪ రైతులు, యువత, సమాజాభివృద్ధి - ఈ మూడు మార్గదర్శక సూత్రాలతో నడుస్తున్న అజయ్ ప్రయాణం ▪ వ్యవసాయ విద్యార్థులకు స్ఫూర్తిగా, వ్యవసాయం చేసే రైతులకు అండగా అజయ్..

▪ వ్యవసాయ మరియు సామాజిక రంగాల్లో అజయ్ చేస్తున్న విశేషమైన కృషికి గుర్తింపుగా అత్యంత ప్రతిష్టాత్మకమైన “సంకల్ప్ ఎక్సలెన్స్ అవార్డ్ 2025”కు ఎంపిక కావడం జరిగింది




**గార్లదిన్నె మార్చి 29 మనంన్యూస్ :** నేటి సమాజంలో మార్పు తెచ్చే నాయకులు అరుదుగా మారిన వేళ విద్య, వ్యవసాయం, యువత అభివృద్ధి అనే మూడు ముఖ్యమైన రంగాల్లో తన ప్రయాణాన్ని ఎంతో ప్రభావశీలంగా కొనసాగిస్తూ నవ సమాజ నిర్మాణంలో మార్గ దర్శకుడిగా నిలుస్తున్నాడు. బాల్యం నుంచే సామాజిక బాధ్యతతో... నల్లగొండ జిల్లా, అనుముల మండలం, పంగవానికుంట గ్రామంలో శ్రీనివాస్ - వెంకట రమణ దంపతులకు జన్మించిన అజయ్ చిన్ననాటి నుంచే విద్యలో ప్రతిభను, సమాజం పట్ల చైతన్యాన్ని కలిగి ఉన్నాడు. పదవ తరగతి నలంద విద్యాలయంలో ఉత్తమ ఫలితాలు సాధించి, ఉద్యాన విద్యలో డిగ్రీ,వ్యవసాయ విద్యలో పీజీ తో పాటు సామాజిక శాస్త్రంలో పీజీ కూడా పూర్తి చేశారు. ఉత్తమ విద్యార్థి, అత్యుత్తమ ఉపాధ్యాయుడు, సమాజసేవలో నిబద్ధత - ప్రతి దశలో అజయ్ తన కృషితో ప్రత్యేకతను చాటుకుంటూ ముందుకు సాగాడు. రైతుల అభివృద్ధికి నిరంతర కృషి: భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన



వ్యవసాయం, నేటి కాలంలో అధిక పెట్టుబడులు, తక్కువ ఆదాయం, నేల నిస్సారత వంటి సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ సవాళ్లను అధిగమించి రైతులకు ఉత్తమ మార్గదర్శకత్వాన్ని అందించేందుకు అజయ్ నిరంతర కృషి చేస్తున్నాడు. సేంద్రియ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన: వేలాది మంది రైతులకు శిక్షణ అందించి, ఆరోగ్యకరమైన మరియు సమర్థవం తమైన సాగు విధానాలను ప్రోత్సహించడం. రైతులకు నిరంతర మద్దతు: తెలుగు రాష్ట్రాల్లో రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ, ఉత్తమమైన వ్యవసాయ సలహాలు, మార్గదర్శకత్వం అందించడం. తక్కువ పెట్టుబడి - ఎక్కువ ఆదాయం: రసాయన వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక మార్గదర్శకత అందించి, రైతుల లాభాలను పెంచడం. నేలసారాన్ని పెంచే నూతన విధానాలు: మట్టిలో జీవం పెంచే సేంద్రియ,ప్రకృతి-ఆధారిత వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడం. అజయ్ చేసిన ఈ విశేష కృషి ఎంతో మంది రైతుల జీవితాలలో వెలుగులు నింపి, వారికి ఆర్థిక స్వావలంబనతో పాటు ప్రకృతికి , నేలకు అనుకూలమైన వ్యవసాయ విధానాలను అందించడంలో కీలక పాత్ర పోషించింది. విద్యలో వినూత్న మార్పులు - ఉపాధి ఆధారిత దిశగా... వ్యవసాయ కళాశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసిన అజయ్, విద్యను కేవలం పుస్తకాల పరిమితికి నిర్దేశించకుండా, ప్రత్యక్ష అనుభవం ద్వారా నేర్పుతూ విద్యార్థుల్లో నిజమైన నైపుణ్యాలను అభివృద్ధి చేశారు. ఉద్యోగ అవకాశాల కోసం నిరీక్షించే పరిస్థితి రాకుండా, విద్యార్థులను వ్యవసాయ రంగంలోనే స్వయం ఉపాధి దిశగా ముందుకు నడిపేలా మార్గనిర్దేశం చేశారు. అగ్రి-ఎంటర్‌ప్రెన్యూర్లుగా విద్యార్థుల ఎదుగుదల: వ్యవసాయాన్ని ఉపాధి అవకాశంగా మార్చి, పెద్ద సంఖ్యలో విద్యార్థులను వ్యవసాయ రంగంలోనే పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం. విద్య అనేది మార్కులకే పరిమితం కాదు: ఉపాధి అవకాశాలను నిర్మించేందుకు విద్యను దిశానిర్దేశం చేసి, విద్యార్థులకు స్వయం ఉపాధి మార్గాన్ని చూపించడం. విద్య అనేది ఉద్యోగం కోసం కాకుండా, తమలో తమకు ఆత్మ విశ్వాసాన్ని కలిగించేదిలా వుండాలని ,స్వయంగా ఉపాధి కల్పించుకునే స్థాయికి తీసుకెళ్లాలన్న ఆలోచనతో అజయ్ చేసిన ఈ కృషి అనేకమంది విద్యార్థుల జీవితాలను మారుస్తోంది. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచే మార్గ దర్శకుడు: వ్యక్తిత్వ వికాస శిక్షణ ద్వారా:విద్యాలయాల్లో, యూనివర్సిటీలలో విద్యార్థులకు తన ప్రసంగాల ద్వారా సానుకూల దృక్పథాన్ని పెంచేలా కృషిచేయడం.. నాయకత్వ లక్షణాలను తీర్చిదిద్దుతూ యువతలో ఆత్మవిశ్వాసాన్ని కల్పించడం స్వయం ఉపాధి అవకా శాలను అందించేందుకు ప్రేరేపిస్తూ వారిలో ఆత్మనిర్భరత పెంపొందించడంసోషల్ మీడియా, వార్తా పత్రికల ద్వారా స్ఫూర్తిదాయకంగా మారుతూ, లక్షల మందికి మార్గ దర్శకత్వం అందించడంకరోనా సంక్షోభంలో: గ్రామాల్లో కరోనా పట్ల అవగాహన కల్పించడం, హాస్పిటల్స్‌లో కరోనా బాధితుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ, వారిలో ధైర్యాన్ని నింపడం జరిగింది. అలాగే కరోనా సమయంలో ఎంతో మందికి ఆర్థిక, మానసిక సహాయం అవసరమైన వారికి అండగా నిలిచిన మార్గదర్శి“సేవాదృక్పథమే నిజమైన నాయకత్వం” అనే సూత్రాన్ని తన జీవితంతోనే నిరూపించిన అజయ్, ఎంతో మంది యువతకు ప్రేరణగా మారాడు.. గ్రామీణ యువతకు స్వయం ఉపాధి శిక్షణలో ?ఎన్జీవోల సహకారంతో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, యువతను స్వయం ఉపాధివైపు మళ్లించడం.. వ్యవసాయ ఆధారిత వ్యాపారాలపై అవగాహన పెంచి, గ్రామీణ యువతను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దడం ప్రభుత్వ పథకాల గురించి సద్వినియోగ మార్గదర్శనం అందించి, వారి భవిష్యత్తుకు దారులు చూపడం కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించి, గ్రామీణ యువతలో వినూత్న ఆలోచనలకు ఉత్తేజం కలిగించడం‘ ‘ఆర్థిక స్వావలంబన కలిగిన యువతనే శక్తివంతమైన భవిష్యత్తును నిర్మించగలరు” అనే సంకల్పంతో, అజయ్ తన ప్రయాణాన్ని విస్తరిస్తూ, ఎంతో మంది గ్రామీణ యువతకు మార్గదర్శిగా నిలుస్తున్నారు.. భవిష్యత్తు లక్ష్యాలు: రైతుల ఆర్థిక భద్రత: పెట్టుబడులను మరింత తగ్గించేందుకు వినూత్న వ్యవసాయ విధానాలను రూపొందించడం అగ్రి-ఎంటర్‌ప్రెన్యూర్ల అభివృద్ధి: యువతను పెద్ద ఎత్తున వ్యవసాయ పారిశ్రామిక రంగంలోకి ప్రోత్సహించిస్వయంఉపాధిఅవకాశాలను పెంచడం



సేంద్రియ ప్రకృతి వ్యవసాయం విస్తరణ: దేశవ్యాప్తంగా సేంద్రియ,ప్రకృతి సాగు విధానాలను విస్తరించేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించడం, నేల సారవంతతను పెంచి, ప్రకృతిని కాపాడే విధానాలను వీలైనంత ఎక్కువ మంది రైతులకు చేరువ చేయడం వ్యక్తిత్వ వికాస శిక్షణ: ఇంక ఎంతో మంది యువతకు, వ్యక్తిత్వ వికాస శిక్షణ అందించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి నమ్మకంతో, బాధ్యతతో జీవించేలా చేయడం.. అనేవి అజయ్ ముందున్న భవిష్యత్తు లక్ష్యాలుగా చెప్పడం జరిగింది. “అజయ్ ప్రస్థానం - మార్గదర్శి జీవిత యానం! రైతుల, యువత, సమాజ అభివృద్ధి” అనే త్రిసూత్రాన్ని నమ్ముకుని నడుస్తున్న అజయ్, కేవలం మాటల్లోనే కాదు - తన జీవితంలోనే దాన్ని ఆచరణలో పెట్టి చూపించాడు. అంతే కాకుండా తన కృషితో ఎంతో మందికి మార్గ దర్శకుడిగానిలుస్తూ,వేలాదిమందికి స్ఫూర్తిగా మారాడు. ఈ ప్రేరణాత్మకప్రయాణం ఇంకా అనేక మందికి వెలుగునిచ్చే దీపంలా మారాలని మనసారా కోరుకుందాం!



## పురావస్తు పరిశోధకుడు మైనా స్వామికి ఉగాది పురస్కారం



**గోరంట్ల మార్చి 29 మనంన్యూస్ :** ప్రముఖ చారిత్రక మరియు పురావస్తు పరిశోధకుడు, రచయిత మైనా స్వామిని రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారంతో సత్కరించనున్నది. ఉగాది సందర్భంగా వివిధ రంగాలలో సేవలు అందించిన పలువురు ప్రముఖులకు రాష్ట్ర ప్రభుత్వం ‘కళారత్న’, హంస పతకం మరియు ప్రశంసా పత్రంతో పాటు నగదు పురస్కారాన్ని అంది స్తున్నది. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం జరిగే ఉగాది పురస్కారాల ప్రధానోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా గోరంట్ల మండలం మందలపల్లి పంచాయతీ కరావులపల్లి గ్రామానికి చెందిన పురావస్తు పరిశోధకుడు మైనా స్వామి పురస్కారాన్ని అం దుకుంటున్నారు. శాసన పరిశోధన, లేపాక్షి వీరభద్రాలయ సముదాయానికి సంబంధించి విశేషంగా పుస్తకాల ముద్రణ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని సాంఘిక సేవా విభాగంలో పురస్కారాన్ని అందిస్తున్నట్టు సాంస్కృతిక శాఖ సంచాలకులు ఆర్. మల్లికార్జున మైనా స్వామికి తెలిపారు. విజయనగర సామ్రాజ్యంపై విస్తృతంగా పరిశోధన చేస్తున్న మైనా స్వామి గుర్తింపునకు నోచుకోని, అపరిస్కృతంగా ఉన్న నూటికి పైగా శాసనాలను ఆయన బాహ్య ప్రపంచానికి తెలియజేశారుతెలుగుకన్నడసంస్కృతభాషల్లోశాసనాలనుఆయన పరిష్కరించారు. మైనా స్వామికి పురస్కారం లభించడం పట్ల ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన పలువురు రచయితలు పరిశోధకులు అదేవిధంగా గోరంట్ల మండల ప్రజలుహర్షం వ్యక్తం చేస్తూ...ఆయనకు అభినందనలు తెలిపారు

## ఉగాది ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలి

- అన్ని ఏర్పాట్లను వెంటనే చేపట్టాలి - వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 29 మనంన్యూస్ :**

ఉగాది ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా, విజయవంతంగా నిర్వహించాలని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లను జాగ్రత్తగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరం లోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఉగాది ఉత్సవాల నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చాలని, అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే ఉగాది ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమం కోసం జాయింట్ కలెక్టర్ ఇంచార్జిగా ఉంటారన్నారు. మినిట్ టు మినిట్, ఇన్విటేషన్ సిద్ధం చేయాల న్నారు. ఉగాది ఉత్సవాలలో వేద పండితుల ఆశీర్వాదం, పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం, ఉగాది పచ్చడి పంపిణీ, ఎద్దులబండి ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాల న్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను అధికారులు వ్యక్తిగతంగా ఆహ్వానించాలన్నారు. ప్రోటోకాల్, బందోబస్తు, సెక్యూరిటీ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. వేసవి సందర్భంగా మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. రెవెన్యూ భవనం డెకరేషన్ బాగా ఉండాలని, ఎంట్రెన్స్ గేట్ కూడా అలంకరించాలని, రంగోలి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వారి సిబ్బంది పాల్గొనాలని, వారికి స్నాక్స్ ఏర్పాటు



చేయాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ కు సూచించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉగాది ఉత్సవాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓ కేశవ నాయుడు,నగరపాలక సంస్థ కమిషనర్ బాలరాజు, డిఈఓప్రసాద్‌బాబు,జిల్లావ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, ఐ.అండ్.పీఆర్‌డిఐపిఆర్ఓగురుస్వామి శెట్టి, ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేష నాయుడు, జిల్లా పర్యటక శాఖ అధికారి జయకుమార్ బాబు, తహసీల్దార్ హరికుమార్, ఉద్యాన శాఖ టెక్నికల్ అధికారి పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి నియోజకవర్గంలో రెప రెప లాడినా తెలుగుదేశం జెండా

- వెల్లువెత్తిన సామాజిక సేవ కార్యక్రమాలు – యుగపురుషుడు అన్న నందమూరి తారకరామారావు
- కొత్త చెరువులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే పల్లె సింధూర,టీడీపీ శ్రేణులు



**పుట్టపర్తి మార్చి 29 మనంన్యూస్ :** టీడీపీ 43వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా పుట్టపర్తి నియోజక వర్గ వ్యాప్తంగా ఊరు వాడ వాడలా టీడీపీ జెండా రెప రెప లాడింది. నియోజకవర్గ వ్యాప్తంగా పుట్టపర్తి మున్సిపాలిటీ తోపాటు ఆరు మండలాల్లో ఊరువాడ వాడల టిడిపి జెండా రెపరెపలాడింది. ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని మండల కేంద్రాల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వాసుపత్రిలోనూ వృద్ధాశ్రమాలలో పండ్లు బ్రెడ్లు, స్వీట్లు పంపిణీ చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. టీడీపీ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా శనివారం నియోజకవర్గంలోని కొత్త చెరువు లో ముందుగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు కొత్త చెరువు మండల టీడీపీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .అక్కడే టీడీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొని జెండాకు వందనం చేశారు. అక్కడి నుంచి పుట్టపర్తి టీడీపీ కార్యాలయం వద్ద 43 వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీడీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,నియోజవర్గ టీడీపీ నాయకులు,పుట్టపర్తి మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు , కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, పేదల అభ్యున్నతికి స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. మత విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు అన్న నందమూరి తారక రామారావు గారు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ఒక ప్రభంజనం సృష్టించిన పార్టీ ఏదైనా ఉందంటే తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. కుల మతాలకతీతంగా పార్టీని స్థాపించి ఏర్పాటుచేసిన తొమ్మిది నెలల కాలంలోనే కాంగ్రెస్ పార్టీని మట్టి కల్పించిన ప్రాంతీయ పార్టీ టిడిపి అని పేర్కొన్నారు. అటు రాజకీయాల్లో రంగాల్లో కాకుండా సినీ రంగంలో రాముడిగా కృష్ణుడిగా వెంకటేశ్వరడిగా రాజకుమారుడిగా వివిధ పాత్రల్లో అగ్ర కథానాయకుడిగా ప్రజల్లో తగిన గుర్తింపు తెచ్చుకున్న యుగ పురుషుడు అన్న నందమూరి తారక రామారావు అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే పేదలు కడుపునిండా మూడు పూటలా అన్నం తినాలనే ఉద్దేశ్యంతో కి.లో రూ.2 లకే బియ్యం పథకాన్ని తీసుకొచ్చారు అదేవిధంగా పేదలు నూతన వస్త్రాలు ధరించాలని ఆలోచనతో జనతాదోవ పథకాన్ని సొంత ఇల్లు పేదలకు ఉండాలని ఆలోచనతో ఎన్టీఆర్ పక్కా గృహాన్ని తీసుకొచ్చిన మహెూన్నతమైన వ్యక్తి రామారావు అన్నారు. అంతేకాకుండా అన్న నందమూరి తారక రామారావు అమలు చేసిన సంక్షేమ పథకాలె దేశానికి మార్గదర్శక నిలుస్తున్నాయని గుర్తు చేశారు రాష్ట్రవ్యాప్తంగా గురుకుల వస్తే గృహాలు మండలాల వ్యవస్థ స్థానిక సంస్థల్లో 33% రిజర్వేషన్ తో పాటు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు తీసుకొచ్చిన ఘనత అన్న నందమూరి తారక రామారావుకు దక్కుతుందని గుర్తు చేశారు. రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలన ఎలా ఉంది ప్రస్తుత పాలన ఎలా ఉందో ప్రజలకు అర్థమై ఉంటుందని పేర్కొన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో రాష్ట్ర అభివృద్ధి తోపాటు ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు గత ఐదేళ్ల వైసిపి పాలనలో కనీసం గుంతల పడిన రోడ్లకు గంపెడం నన్ను కూడా వేయలేదని గుర్తు చేశారు ఈ కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 17 వేల కిలోమీటర్ల గుంతలమయమైన రోడ్లను పునర్నిర్మించుకున్నామని తెలిపారు ఈరోజు ఆంధ్రప్రదేశ్ కు పోలవరం జీవనాడి అని తెలిపారు. పోలవరం పూర్తి అయితే రాయలసీమ వంటి సత్య జిల్లా మరో కోస్తా ఆంధ్రగా మారుతుందని తెలిపారు దేశంలో 29 రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో చూసుకుంటే ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు అన్న నందమూరి తారక రామారావు ఆనాడు తీసుకొచ్చిన సంక్షేమ పథకాలే నిదర్శనం అన్నారు ఆయన ఆశయ సాధన కోసం మనమంతా పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుములపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు బ్రెడ్లు ఎమ్మెల్యే కలిసిందిరా రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు అక్కడి నుంచి గణేష్ సర్కిల్లో ఉన్న పట్టణమైన నిరాశ్రయుల వసతి గృహంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. సత్యసాయి వృద్ధాశ్రమంలో పలువృద్ధులకు పండ్లు బ్రెడ్లు స్వీట్లు పంపిణీ చేశారు అక్కడనుండి కేర్ సెంటర్ లో క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు పండ్లు బ్రెడ్లు, స్వీట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులతో ఎమ్మెల్యే ,మాజీ మంత్రి కొద్దిసేపు వారితో గడిపారు. అన్ని రకాలుగా అండగా ఉండమని ధైర్యంగా ఉండి త్వరగా కోలుకొని నూతన ఆరోగ్య జీవితాన్ని ప్రారంభించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపాలిటీ టిడిపి నాయకులు పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, రత్నప్ప చౌదరి, రూరల్ టీడీపీ కన్వీనర్ విజయకుమార్ ,బెస్త చలపతి,గంగన్న, చెన్నకేశవులు, గంగాధర్ నాయుడు,మహ్మమ్మద్ రఫీ, మాజీ ఎంపిపి శ్రీరామ్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి శ్రీరాం నాయక్ మాజీ వైస్ ఎంపీపీ బొమ్మయ్య ,కడియాల సుధాకర్ , ఓబులేసు , మాల మనోహర్ ,నాగేంద్ర ,సురేష్ చౌదరి, పుల్లప్ప, కేశవ నాయుడు, కృష్ణ ప్రసాద్ ,నాగరాజు , మహిళా టీడీపీ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## గోరంట్ల మండల పరిధిలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...





**గోరంట్ల మార్చి 29 మనం న్యూస్ :** రాష్ట్ర బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ మరియు హిందూపురం పార్లమెంట్ ఎంపీబీ కే పార్థసారథి ఆదేశాల మేరకు గోరంట్ల మండలం లో పలు గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ సోమశేఖర్ ఆధ్వర్యంలో గోరంట్ల బస్టాండ్ సర్కిల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసి టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకురాలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా బూదిలి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను సీనియర్ నాయకులు నటరాజప్ప చేతుల మీదుగా ఎగరవేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో టి ప్రభు శంకర, డీలర్ ఈశ్వర, షబ్బీర్ భాష, ఎంపీటీసీ ఈడిగ మంజునాథ గౌడ్, ఈడిగ రవి, ఈడిగ కుమార్, గంగాదేవి పల్లి కేశవరెడ్డి, ధనుంజయ నాయక్,వెట్టిరామచంద్ర, చిన్నార పల్లి కుళ్లాయప్ప, వెంకటేశు, హుస్సేన్ సాబ్ తెలుగుదేశం పార్టీ నాయకులుకార్యకర్తలుపాల్గొన్నారు.గోరంట్ల మండలం, గడ్డం తాండా గ్రామ పంచాయతీ తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు షణ్ముఖ , పంచాయతీ ఉప అధ్యక్షుడు లక్ష్మీ రామ్ నాయక్, సీనియర్ నాయకులు గోవింద నాయక్,చలపతి నాయక్, స్కూల్ కమిటీ చైర్మన్ బాబురీ నాయక్, వాటర్ మ్యాన్ లక్ష్మీ రామ్ నాయక్,పాండు రంగా నాయక్, శ్రీనివాస్ నాయక్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు... అదేవిధంగా ఒడిగేపల్లి పంచాయితీ ఒడిగేపల్లిలో, వానవోలు పంచాయతీ వానవోలులో కమ్మవారిపల్లి పంచాయతీలో కమ్మవారిపల్లి లో పాలసముద్రం పంచాయతీ పాలసముద్రంలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు







## ఉగాది పర్వదినాన కొత్త రంగులతో కొత్త కాంతులు వెదజల్లుతున్న ముత్యాలమ్మ దేవాలయం

**కూడేరు మార్చి 29 మనంన్యూస్ :** కూడేరు మండలం ఇప్పేరు గ్రామపంచాయతీ పరిధిలోని పి నాగిరెడ్డిపల్లి గ్రామం నందు అంబేద్కర్ కాలనీ యందు తాతల నాటి కాలమున నిర్మించిన ముత్యాలమ్మ దేవాలయం పాతబడి చాలా అధ్వానంగా తయారు కావడంతో, ఆ కాలనీ యందు ఉన్న ఎస్సీ కాలనీ యువకులు, పెద్దలు కలిసి తెలుగుదేశం పార్టీ అనంతపురంజిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిని సంప్రదించగా, ఆయన సూచన మేరకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే పయ్యావుల శ్రీనివాసులు ఆ దేవాలయమునకు కావలసిన సదుపాయములన్నియు వెంటనే సమకూర్చడం జరిగినదని, ముత్యాలమ్మ దేవాలయం ఆవరణము అంతయు సిసి రోడ్లు వేయడం, దేవాలయం పై కప్పు అంతయు కాంక్రీట్ తో ఫ్లోరింగ్ వేయించడం జరిగినది, తర్వాత నూతన ఉగాది సంవత్సరం సందర్భంగా ముత్యాలమ్మ దేవాలయమును రంగులతో దేవాలయమంతయు సర్వాంగ సుందరంగా అలంకరణ చేయు యుద్ధం జరిగింది ఈ సందర్భంగా అంబేద్కర్ కాలనీవాసులు తెలుగుదేశం పార్టీ యూత్ నాయకులు మాట్లాడుతూ ముత్యాలమ్మ దేవాలయమునకు అన్ని సహాయ సహకారాలు అందించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులకు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరికి ప్రత్యేక ధన్యవాదములు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారు అందించిన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటామని వారు సంతోషాన్నివ్యక్తం చేశారు..



# తెలుగువారి మొదటి పండుగ... తెలుగువారికి ఎంతో ఇష్టమైన పండుగ “ఉగాది”



- షడ్రుచుల సమ్మేళనం ‘ఉగాది
- పండుగలు మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలు
- పండుగ పది గండాలను పోగొడుతుందని పెద్దలు అంటారు
- ప్రకృతి కాంత పరవశించే సమయంలో జరుపుకునే పండుగ ఉగాది
- అంత ఇష్టమైన పండుగ గురించి” మనం” మనం” తెలుసుకుందాం
- ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలందరికీ మనం యాజమాన్యం ద్వారా విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

**గోరంట్ల మార్చి 29 మనం న్యూస్ :** తెలుగువారికి ఎంతో ఇష్టమైన ఉగాది పండుగకు ఆ పేరెలా వచ్చిందో తెలుసా....? ఉగాది పండుగ జరుపుకోవడం వెనుక ఉన్న పురాణ కథను ఎప్పుడైనా విన్నారా....? ఉగాది రోజు మాత్రమే చేసే ఉగాది పచ్చడి, పంచాంగ శ్రవణం విశిష్టతను గురించి “మనం” కథనంలో తెలుసుకుందాం...యుగానికి ఆది ఉగాది....! ఉగాది అంటే యుగానికి ఆది అని అర్థం. అందుకే ఈ పండుగకు యుగ ప్లస్ ఆది యుగాది లేదా ఉగాది అని పేరు వచ్చింది. తెలుగు పంచాంగం ప్రకారం వచ్చే చైత్ర శుద్ధ పాడ్యమి నాడు కృత యుగం ప్రారంభమైంది కాబట్టి ఆనాటి నుంచి చైత్రశుద్ధ పాడ్యమి రోజున మనం ఉగాదిగా జరుపుకుంటాం. కాలక్రమేణా అదే ఉగాది పండుగ అయింది. ఉగాది పండుగ వెనుక ఉన్న పురాణ గాథ

శ్రీ మహావిష్ణువు వేదాలను అపహరించిన సోమకుని వధించి ఆ వేదాలను బ్రహ్మ దేవునికి అప్పగించిన శుభ తరుణాన్ని పురస్కరించుకొని విష్ణువు ప్రీత్యర్థం ‘ఉగాది’ పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వచ్చిందని



పురాణప్రతీతి. సృష్టికి ఆది ఉగాది అలాగే చైత్ర శుక్ల పాడ్యమి నాడు ఈ విశాల విశ్వాన్ని బ్రహ్మ దేవుడు సృష్టించాడు కాబట్టి బ్రహ్మ సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపబడుతుందని కూడా పెద్దలు అంటారు.ప్రకృతి పండుగ ఉగాది పండుగ వసంత ఋతువు ప్రారంభంలో వచ్చే ఈ ఉగాది పండుగ ప్రధానంగా ప్రకృతి పండుగ. శిశిరంలో ఆకులు రాలిపోయి మోడుగా మారిన చెట్లన్నీ వసంతం రాగానే కొత్త చిగుళ్లు తొడిగి ప్రపంచమంతా పచ్చగా మారి ప్రకృతి కాంత పరవశించే సమయంలో జరుపుకునే పండుగ ఈ ఉగాది. ఉగాది పండుగ రోజు వేకువనే నిద్ర లేచి అభ్యంగన స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించాలి. మామిడి తోరణాలు, పూల మాలలతో ఇంటి గుమ్మాలను అలంకరించాలి. పూజామందిరాన్ని శుభ్రం చేసుకుని గణపతి, లక్ష్మీదేవిని, ఇష్టదైవాన్ని, కుల దైవాన్ని ప్రతిష్ఠించుకోవాలి. దీపారాధన చేసి అష్టోత్తర శతనామాలతో ఇష్టదైవాన్ని పూజించాలి. ఈసారి ఉగాది ఆదివారం వచ్చింది కాబట్టి ఈ రోజు సూర్యునికి అర్ఘ్యం ఇవ్వడం, ఆదిత్య హృదయం పారాయణ చేయడం వలన మంచి ఆరోగ్యం చేకూరుతుందని విశ్వాసం.షడ్రుచుల ఉగాది పచ్చడిలో అంతరార్థం ఉగాది పండుగలో ప్రధానమైనది ఉగాది పచ్చడి. తీపి, కారం, చేదు, పులుపు, వగరు, ఉప్పు వంటి షడ్రుచుల సమ్మేళనమే ఈ ఉగాది పచ్చడి. ఇందులో తీపి కోసం బెల్లం, వగరు కోసం అప్పుడే వస్తున్న లేత మామిడి పిందెలు, పులుపు కోసం చింతపండు, రుచి కోసం ఉప్పు, చేదు కోసం లేత వేప పువ్వులు, కారం కోసం పచ్చి మిరపకాయలు వేసి ఈ ఉగాది పచ్చడిని తయారు చేస్తారు. ఇలా పచ్చడి చేసుకోవడం వెనుక గల అంతరార్థం ఏమిటంటే ఈ సంవత్సరమంతా మన జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరించగల స్థిత ప్రజ్ఞతను సాధించడమే! ఉగాది పచ్చడిని దేవుని వద్ద ఉంచి పూజ చేసి, పిండి వంటలు, మహా నైవేద్యం సమర్పించాలి. అనంతరం కుటుంబ సభ్యులంతా మొదటగా ఉగాది పచ్చడి స్వీకరించాలి. అనంతరం బంధుమిత్రులతో కలిసి విందు భోజనాన్ని ఆరగించాలి.మన పండుగలు, ఆచారాలు సంప్రదాయాల వెనుక ఎంతో శాస్త్రీయత దాగి ఉంటుంది. ఆరోగ్యపరంగా చూస్తే వసంత ఋతువు ప్రారంభంలో వచ్చే కొన్ని రకాల వ్యాధులకు విరుగుడు ఈ వేపపువ్వు వేసి చేసిన ఉగాది పచ్చడి.వసంత ఋతువుకు శోభనిచ్చే కోకిల గానం మామిడి చెట్టుకు కొత్తగా వస్తున్న మావి చిగురులు తిని కమ్మగా గానం చేసే కోయిల గానం వసంత ఋతువు ఆరంభాన్ని తెలుపుతుంది. ఇక ఉగాది సాయంత్రం తెలుగు రాష్ట్రాలలోని అన్ని ఆలయాల్లో పంచాంగ శ్రవణం కన్నుల పండుగగా జరుగుతుంది. పంచాంగ శ్రవణం ద్వారా నూతన సంవత్సరంలో గ్రహగతులు ఎలా ఉన్నాయి, దేశంలో పంటలు ఎలా పండుతాయి, వర్షాలు ఎలా కురుస్తాయి, దేశంలో యుద్ధాలు వంటివి జరిగే అవకాశాలు ఉన్నాయా వంటివి తెలుసుకోగలుగుతాం. అలాగే మన వ్యక్తిగత గోచార ఫలితాలు, గ్రహగతులు వంటి విషయాలను కూడా





తెలుసుకోగలుగుతాం. ఇలా తెలుసుకోవడం వలన ఏవైనా గ్రహాలకు పరిహారం చేయించాల్సి వచ్చినా ముందుగా చేయించుకోవడం వల్ల గ్రహగతుల వలన కలిగే బాధల నుంచి ఉపశమనం పొందవచ్చు.ఇక మన తెలుగు రాష్ట్రాలలో ఉగాది పండుగ రోజు సాయంత్రం కవి సమ్మేళనం అద్భుతంగా జరుగుతుంది. ఈ రోజున కవులను, పండితులను ప్రభుత్వం వారు తగు రీతిలో సత్కరిస్తారు. ఇక అష్టావధానం, శతావధానం, సహస్రావధానం వంటి కార్యక్రమాలు కూడా కన్నుల పండుగగా, వీనులవిందుగా జరుగుతాయి. శ్రీనివాసుని సన్నిధిలో కొలువు తిరుమల శ్రీనివాసుని ఆలయంలో ఉగాది కొలువును ప్రత్యేకంగా నిర్వహిస్తారు.పండుగలు, సంప్రదాయాలు మర్చిపోవద్దు పండుగలు మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలు. అంతేకాదు పండుగ పది గండాలను పోగొడుతుందని పెద్దలు అంటారు. మనకు ఉన్నంతలో ప్రతి పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవడం ద్వారా మన పిల్లలకు ఏ పండుగ ఎలా జరుపుకోవాలో తెలపాలి. మన భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను భద్రంగా అందించాలి. ఈ ఉగాది అందరి ఇంట ఆనందాలు నింపాలని మనం యాజమాన్యంకోరుకుంటూ మరోసారి అందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



**లేపాక్షి మార్చి 29 మనం న్యూస్ :** శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు 43 వసంతాల పూర్తి చేసుకున్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు కోడి పల్లి పంచాయతీ కోడి పల్లి గ్రామంలో నాగేపల్లి గ్రామంలో పంచాయతీ నాయకులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగరాజు ఎంపీటీసీ గంగాధర్ సీనియర్ నాయకుడు జయకృష్ణారెడ్డి గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి బాలు లక్ష్మణమూర్తి ఈశ్వర్ రెడ్డి కృష్ణప్ప కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు

– జిల్లా ఎస్పీ వి.రత్న....



**పుట్టపర్తి మార్చి 29 మనంన్యూస్ :** జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలను జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు.ఈ ఉగాది ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరీ, సోదరీమణులందరూ సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సకల శుభాలు కలగాలని జిల్లాఎస్పీ ఆకాంక్షించారు

## మల్లాపల్లిలో సివిల్ రైట్స్ డే

– చట్టాలు, పౌర హక్కుల గురించి గ్రామీణుల్లో అవగాహన – సీఐ బోయ శేఖర్, తహశీల్దార్ మారుతి

**గోరంట్ల మార్చి 29 మనం న్యూస్ :** చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగిఉండాలని సీఐ బోయ శేఖర్ స్థానిక తహశీల్దార్ మారుతి పేర్కొన్నారు. గోరంట్ల మండలం, మల్లాపల్లి గ్రామంలో య స్సీ కాలనీలో తహసిల్దార్ మారుతి,సర్కిల్ ఇన్స్పెక్టర్ బోయ శేఖర్ మరియు ఎస్టీ ఎస్సీ విజిలెన్స్ మానిటర్ కమిటీ మెంబర్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ తహశీల్దార్ మాట్లా డుతూ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండా లని, సివిల్ సర్వీస్ అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు



అందించాలని, తద్వారా ప్రజలు వారివారి ప్రాథమిక హక్కులను పొందేలా చూడాలన్న ఉద్దేశ్యంతో సివిల్ సర్వీసెస్ దినోత్సవం ను దేశవ్యాప్తంగా జరుపుకుంటు న్నారని,ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్టించు కోవద్దని, అలాగే గ్రామాల్లో ఒకరికొకరు కలిసికట్టుగా జీవనం సాగిం చాలని గొడవలకు, అల్లర్లకు దూరంగా ఉండాలని గ్రామస్థులకు సూచిం చారు. అనంతరం వివిధ అంశాలపై చర్చించారు.దేశంలో పరిపాలనా యం త్రాంగం సజావుగా పనిచేసేలా చూడడానికి వివిధ విభాగాల్లో విశ్రాంతి లేకుం డా పనిచేస్తున్న సివిల్ సర్వెంట్ల సేవలకు గుర్తుగా మన దేశంలో ప్రతి ఏడాది ఏప్రిల్ 21న జాతీయ పౌర సేవల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని వారు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శివానంద,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీవి.రత్న ఆదేశాల మేరకు చట్ట వ్యతిరేక కార్యకలపాలపై డ్రోన్ కెమరాతో ప్రత్యేక నిఘా



**పుట్టపర్తి మార్చి 29 మనంన్యూస్ :** జిల్లావ్యాప్తంగా పట్టణ పరిసరాలు, ఫారెస్ట్ ప్రాంతాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడి వారిపై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. అన్ని సబ్ డివిజన్లో వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. అందులో భాగంగా ఈరోజు, పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం డ్రోన్ కెమెరాతో సోమందేపల్లి , చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో డ్రోన్ కెమెరాతో పరిసరాలను జల్లెడ పట్టారు. జాతీయ రహదారి ఇరువైపులా పరిసర ప్రదేశాలలో పాడుపడిపోయిన బంగ్లాలు, తోటలు , కొండలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం,గంజాయి వినియోగం,పేకాట వంటి చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ,ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్ ఇతర నేరాలు జరగకుండా చర్యలు చేపట్టడం జరిగింది. బహిరంగంగా మద్యం సేవించడం , గంజాయి



వినియోగించిన వారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేయడం జరుగుతుంది. జిల్లావ్యాప్తంగా డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.





